# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 331 | పేజీలు 16 | వెల 4/- | ఆదివారం 16 నవంబర్ 2025





*"విశాఖ తీరాన ఈసారి అలలు కాదు పెట్టుబడుల మహా సునామీ దూసుకొచ్చింది! మూడు రోజుల సమ్మిట్‌లో 13.25 లక్షల కోట్ల భారీ ఎంఓయూలు కుదిరి, 613 ఒప్పందాలతో 16 లక్షలకుపైగా ఉద్యోగాల హామీ రావడం దేశవ్యాప్తంగా దృష్టిని ఆకర్షించింది. పెట్టుబడిదారులు వరదలా నగరానికి చేరి, ఇంధనం నుంచి పరిశ్రమలు, ఐటీ నుంచి మౌలిక వసతుల వరకు 12 రంగాల్లో పెట్టుబడులను జలపాతం మాదిరిగా ప్రకటించారు. చంద్రబాబు విదేశీ పర్యటనలు, రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికలుఇవి అన్నీ కలిసి ఏపీపై నమ్మకాన్ని తిరిగి నిలబెట్టి అంచనాలకు 30% పైగా అదనపు పెట్టుబడులు రప్పించాయి. విశాఖను ఇండియా నూతన పెట్టుబడి రాజధానిగా నిలబెట్టేలా ఈ సమ్మిట్ రికార్డు స్థాయిలో అభివృద్ధి శకానికి తెరలేపింది."*

## విశాఖ తీరాన రికార్డు ఒప్పందాలు

# పెట్టుబడుల పండుగ.. ఉద్యోగాల వెల్లువ


- ❑ అంచనాలను మించే పెట్టుబడుల వెల్లువ.. విశాఖలో హై వోల్టేజ్ సమ్మిట్
- ❑ మూడు రోజుల్లో రూ. 13,25,716 కోట్ల పెట్టుబడులు.. 16 లక్షలకుపైగా ఉద్యోగాల హామీ
- ❑ 613 ఎంఓయూలతో చరిత్ర సృష్టించిన ఏపీ ప్రభుత్వం
- ❑ 1 గిగావాట్ డేటా సెంటర్‌కు రిలయెన్స్ ముందడుగు
- ❑ పెట్టుబడులను రాబట్టడంలో "పవర్" శాఖ దూసుకుపోవడం
- ❑ 12 రంగాల్లో భారీ ఒప్పందాలు.. భారత్‌లోనే రికార్డు స్థాయిలో ఎంఓయూలు
- ❑ విశాఖ సమ్మిట్‌ను బిగ్ హిట్ చేసిన ఇండస్ట్రియలిస్టులు
- ❑ చంద్రబాబు కృషి ఫలితం.. ఏపీలో పెట్టుబడి నమ్మకం రెట్టింపు
- ❑ సీఎం సమక్షంలో రూ.7.63 లక్షల కోట్ల ఎంఓయూలు
- ❑ మంత్రుల సమక్షంలో రూ.5.62 లక్షల కోట్ల ఒప్పందాలు
- ❑ ఇంధన-పరిశ్రమ-మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడుల దూకుడు

# సైబర్‌తో ఇంధన రంగం సేఫ్!




- ఏఐతో పవర్ డిస్ట్రిబ్యూషన్ మార్పు.. నష్టాలకు ఫుల్ స్టాప్
- మీ ఇంటికే పవర్ ప్లాంట్.. ఏపీ కొత్త ఎనర్జీ మోడల్
- ప్రజల కోసం పవర్ రిఫార్మ్స్.. పారదర్శక సరఫరా
- ఇంధన భద్రతకు CECRC ప్రభుత్వం WEF ఒప్పందం
- WEF ముందు ఏపీ ఎనర్జీ విజన్.. సస్టైనబుల్ దారిలో రాష్ట్రం
- తక్కువ ఖర్చులో నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తే ఏపీ లక్ష్యం: లోకేష్
- డేటా సెంటర్లకు చౌక పవర్.. విశాఖ టెక్ హబ్ అవుతోంది
- 160గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ.. పెట్టుబడుల వరద ఏపీకి
- ఏఐ యుగంలో ఎనర్జీ సెక్యూరిటీ కీలకం WEF నుంచి ప్రశంసలు
- సీఎం చంద్రబాబు సమక్షంలో వరల్డ్ ఎకనమిక ఫోరంతో రాష్ట్రం కీలక ఒప్పందం
- తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తే లక్ష్యంగా పని చేస్తున్నాం: మంత్రి లోకేష్

## ఏపీకి పారిశ్రామిక విప్లవం




- శ్రీసిటీకి 6 వేల ఎకరాల భూమి, రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు: సీఎం
- శ్రీసిటీలో రూ.2320 కోట్ల విలువైన కొత్త ఒప్పందాలు
- 18 నెలల్లో రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులుబీ కొత్త ఎయిర్‌స్ట్రిప్, ఉద్యోగాలు
- రాయలసీమలో రూ.1201 కోట్లతో రేమాండ్స్ గ్రూప్ మూడు ప్రాజెక్టులు
- పారిశ్రామిక అనుమతులు వేగంగా, పాలసీలపై సానుకూల సమీక్ష
- శ్రీసిటీ రాయలసీమలో కొత్త ఎంఓయూలు.. 18,865 ఉద్యోగాలు

## శ్రీకాకుళం.. రెడీ టు టేక్ ఆఫ్!

- ❑ ముందుకొచ్చిన ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా
- ❑ ఆకాశాన్ని చేరే ఉత్తరాంధ్ర అభివృద్ధి కల
- ❑ కనెక్టివిటీ, పర్యాటక రంగాలకు గాలి వేగం
- ❑ సీఎం చంద్రబాబు సమక్షంలో మరో కీలక ఒప్పందం



## విశాఖ తీరాన రికార్డు ఒప్పందాలు

# పెట్టుబడుల పండుగ.. ఉద్యోగాల వెల్లువ

- అంచనాలను మించే పెట్టుబడుల వెల్లువ.. విశాఖలో హై వోల్టేజ్ సమ్మిట్
- మూడు రోజుల్లో రూ. 13,25,716 కోట్ల పెట్టుబడులు.. 16 లక్షలకుపైగా ఉద్యోగాల హామీ
- 613 ఎంఓయూలతో చరిత్ర సృష్టించిన ఏపీ ప్రభుత్వం
- 1 గిగావాట్ డేటా సెంటర్‌కు రిలయెన్స్ ముందడుగు
- పెట్టుబడులను రాబట్టడంలో “పవర్” శాఖ దూసుకుపోవడం
- 12 రంగాల్లో భారీ ఒప్పందాలు.. భారత్‌లోనే రికార్డు స్థాయిలో ఎంఓయూలు
- విశాఖ సమ్మిట్‌ను బిగ్ హిట్ చేసిన ఇండస్ట్రియలిస్టులు
- చంద్రబాబు కృషి ఫలితం.. ఏపీలో పెట్టుబడి నమ్మకం రెట్టింపు
- సీఎం సమక్షంలో రూ.7.63 లక్షల కోట్ల ఎంఓయూలు
- మంత్రుల సమక్షంలో రూ.5.62 లక్షల కోట్ల ఒప్పందాలు
- ఇంధన-పరిశ్రమ-మౌళిక వసతుల రంగాల్లో పెట్టుబడుల దూకుడు



**విశాఖపట్నం, నవంబర్ 15(ఎల్లో సింగం):** విశాఖ సాగర తీరానికి పెట్టుబడుల సునామీ వచ్చింది. సీఐఐ భాగస్వామ్య సదస్సుకు అంచనాలకు మించిన స్థాయిలో పెట్టుబడులపై ఎంఓయూలు కుదిరాయి. ఒకటి కాదు.. రెండు కాదు.. వందల సంఖ్యలో ఎంఓయూలు కుదిరాయి... లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి... అదే స్థాయిలో ఉద్యోగాల కల్పనపై కంపెనీల నుంచి హామీలు వచ్చాయి. రెండు రోజుల పాటు జరిగే 30వ భాగస్వామ్య సదస్సులో ఎంఓయూలు కుదుర్చుకోవాలని భావిస్తే... పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు పెద్ద ఎత్తున ముందుకు రావడంతో మూజు రోజుల పాటు ఎంఓయూలు కుదుర్చుకోక తప్పని సరైంది ప్రభుత్వానికి. మూడు రోజుల పాటు కుదుర్చుకున్న ఒప్పందాల విలువ రూ. 13,25,716 కోట్ల పెట్టుబడులు కాగా వీటి ద్వారా 16,31,188 ఉద్యోగాలు కల్పించేందుకు అవకాశాలు కన్పిస్తున్నాయి. వాస్తవానికి భాగస్వామ్య సదస్సులో భారీగా పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం ముందుగానే అంచనా వేసింది. రెండు రోజుల్లో సుమారుగా రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని భావిస్తే... పారిశ్రామిక తగ్గేదెలే అన్నట్టుగా విశాఖ నగరానికి పోటెత్తారు. ఒప్పందాల విలువ రూ. 13 లక్షల కోట్లకు పైగా చేరింది. దీంతో ప్రభుత్వ వర్గాల్లో సంతృప్తి వ్యక్తమవుతోంది.

### అంచనాలకు మించి 30 శాతానికి మించి అదనంగా పెట్టుబడులు

కూటమి ప్రభుత్వం ఏర్పడి నాటి నుంచే చంద్రబాబు నేతృత్వంలోని సర్కార్... పారిశ్రామికాభివృద్ధి మీద ఫోకస్ పెట్టింది. ప్రతి 15 రోజులకోసారి కెబినెట్ సమావేశాలు పెట్టుకున్న తరహాలో ఎస్ఐపీబీ సమావేశాలు పెట్టుకుంది. వివిధ సంస్థలకు పెద్ద ఎత్తున అనుమతులు ఇచ్చింది. ఈ క్రమంలో విశాఖ భాగస్వామ్య సదస్సు నాటికే సుమారుగా రూ. 10 లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఏపీపై పారిశ్రామిక వర్గాల్లో నమ్మకం కలగడానికి ఇదే నిదర్శనం అని ప్రభుత్వం వివిధ సందర్భాల్లో చెబుతూనే ఉంది. దీన్ని మరింతగా కొనసాగించాలని... రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకువచ్చేలా చూడాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం విశాఖ తీరాన భాగస్వామ్య సదస్సును చేపట్టాలని ప్లాన్ చేసింది. దీనికి అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్, యూఏఈ, లండన్ వంటి దేశాల్లో పర్యటించారు. అక్కడి పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించారు. పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరారు. దీంతో భాగస్వామ్య సదస్సు నిర్వహించిన రెండు రోజుల్లో భారీగా పెట్టుబడులు వచ్చేలా ఉన్నాయని ప్రభుత్వం కూడా అంచనాతో ఉంది. అయితే మూడు రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందాల విలువ రూ. 13 లక్షల కోట్లకు పైగా చేరడంతో అంచనాలను 100 శాతం చేరుకోవడంతోపాటు... అదనంగా మరో 30 శాతం మేర పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చేలా మార్గం సుగమం అయింది.

### ముఖ్యమంత్రి సమక్షంలోనే సగానికి పైగా పెట్టుబడులకు ఒప్పందాలు

మూడు రోజుల పాటు జరిగిన ఒప్పందాల్లో మొత్తంగా రూ. 13,25,716 కోట్ల ఒప్పందాలు జరిగితే... అందులో సగానికి పైగా ఒప్పందాలను ముఖ్యమంత్రి సమక్షంలోనే జరిగాయి. మూడు రోజుల పాటు చంద్రబాబు సమక్షంలో కుదుర్చుకున్న ఒప్పందాల విలువ రూ.7,63,210 పెట్టుబడులు. 123 ఎంఓయూల ద్వారా ఈ పెట్టుబడులు వచ్చాయి. మూడు రోజుల పాటు జరిగిన ఎంఓయూల మేళాలో తొలి రోజున రూ. 3,65,304 కోట్ల మేర పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. రెండో రోజున రూ. 3,49,476 కోట్లు... ఇక చివరి రోజున రూ.48,430 కోట్ల మేర ఎంఓయూలు కుదిరాయి. ఇక ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహా వివిధ శాఖలకు చెందిన మంత్రులు కూడా భారీ ఎత్తునే పెట్టుబడులపై ఒప్పందాలు కుదుర్చుకున్నారు. మొత్తంగా మంత్రులందరూ కలిసి 490 ఎంఓయూల ద్వారా రూ. 5,62,506 కోట్ల మేర పెట్టుబడులు కుదుర్చుకున్నారు.

### 12 రంగాలు... రూ. 13 లక్షల కోట్లు

మూడు రోజుల పెట్టుబడులపై జరిగిన వరుస సమావేశాలు.. భేటీల్లో అటు ముఖ్యమంత్రి.. ఇటు మంత్రులంతా కలిసి చేసుకున్న ఒప్పందాల ద్వారా 12 రంగాలకు పెట్టుబడులు వచ్చాయి. పెట్టుబడుల్లో టాప్-3లో ఇంధన రంగం, పరిశ్రమలు, మౌళిక వసతుల రంగాలు నిలిచాయి. మొత్తంగా రూ. 13.25 లక్షల కోట్ల మేర పెట్టుబడుల్లో అధిక భాగం ఇంధన రంగానికి వచ్చాయి. ఈ రంగంలో రూ. 5,33,351 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఆ తర్వాత పరిశ్రమల రంగానికి రూ. 2,80,384 కోట్లు, మౌళిక వసతుల రంగానికి రూ. 2,01,758 కోట్లు వచ్చాయి. ఇక ఉద్యోగాల కల్పనకు సంబంధించి టాప్-3లో పరిశ్రమలు, మౌళిక వసతులు. ఐటీఈ అండ్ సీ రంగాలున్నాయి.

### రంగాల వారీగా మూడు రోజుల పెట్టుబడులు వివరాలిలా ఉన్నాయి

- విద్యుత్ రంగం - రూ. 5,33,351 కోట్ల పెట్టుబడులు - 2,66,722 మందికి ఉద్యోగాలు
- పరిశ్రమలు - రూ. 2,80,384 కోట్ల పెట్టుబడులు - 5,19,083 మందికి ఉద్యోగాలు
- మౌళిక వసతులు - రూ.2,01,758 కోట్ల పెట్టుబడులు - 3,06,649 మందికి ఉద్యోగాలు
- ఐటీఈ అండ్ సీ - రూ.1,59,467 కోట్ల పెట్టుబడులు - 2,96,315 మందికి ఉద్యోగాలు
- ఏపీ సీఆర్డీఏ - రూ.48,711 కోట్ల పెట్టుబడులు - 41,625 మందికి ఉద్యోగాలు
- టూరిజం - రూ.21,036 కోట్ల పెట్టుబడులు - 1,05,804 మందికి ఉద్యోగాలు
- ఫుడ్ ప్రాసెసింగ్ - రూ.13,008 కోట్ల పెట్టుబడులు - 47,390 మందికి ఉద్యోగాలు
- పట్టణాభివృద్ధి - రూ.4,944 కోట్ల పెట్టుబడులు - 12,150 మందికి ఉద్యోగాలు
- టెక్స్ టైల్స్ - రూ.4,490 కోట్ల పెట్టుబడులు - 8,450 మందికి ఉద్యోగాలు
- వైద్యారోగం - 4,208 కోట్ల పెట్టుబడులు - 24000 మందికి ఉద్యోగాలు
- విద్యా రంగం - రూ.4,359 కోట్ల పెట్టుబడులు - 3,000 మందికి ఉద్యోగాలు
- ఇతర శాఖలు - రూ.50,000 కోట్ల పెట్టుబడులు







# సైబర్‌తో ఇంధన రంగం సేఫ్!

- ఏఐతో పవర్ డిస్ట్రిబ్యూషన్ మార్పు.. నష్టాలకు ఫుల్ స్టాప్
- మీ ఇంటికే పవర్ ప్లాంట్.. ఏపీ కొత్త ఎనర్జీ మోడల్
- ప్రజల కోసం పవర్ రిఫార్మ్స్.. పారదర్శక సరఫరా
- WEF ముందు ఏపీ ఎనర్జీ విజన్.. సస్టైనబుల్ దారిలో రాష్ట్రం
- తక్కువ ఖర్చులో నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తే ఏపీ లక్ష్యం: లోకేష్
- డేటా సెంటర్లకు చౌక పవర్.. విశాఖ టెక్ హబ్ అవుతోంది
- 160గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ.. పెట్టుబడుల వరద ఏపీకి
- ఏఐ యుగంలో ఎనర్జీ సెక్యూరిటీ కీలకం WEF నుంచి ప్రశంసలు
- సీఎం చంద్రబాబు సమక్షంలో వరల్డ్ ఎకనమిక ఫోరంతో రాష్ట్రం కీలక ఒప్పందం
- తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తే లక్ష్యంగా పని చేస్తున్నాం: మంత్రి లోకేష్




**విశాఖపట్టణం, నవంబర్ 15(ఎల్లో సింగం):** ఇంధన భద్రత కోసం మెరుగైన రక్షణ విధానాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఇదే సమయంలో టెక్నాలజీని వినియోగించి.. ప్రజలకు లబ్ది కలిగేలా విద్యుత్ ఉత్పత్తి, సరఫరా వ్యవస్థలు ఉండాలని అభిప్రాయపడ్డారు. శనివారం సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా ఇంధన భద్రత, విద్యుత్ రంగంలో అధునాతన టెక్నాలజీ వినియోగం కోసం రాష్ట్ర ప్రభుత్వం వరల్డ్ ఎకనమిక్ ఫోరం(WEF)తో ఒప్పందం కుదుర్చుకుంది. సెంటర్ ఫర్ ఎనర్జీ, సైబర్ రెజిలియన్స్ సెంటర్ ఏర్పాటుపై WEFతో ప్రభుత్వం ఎంఓయూ చేసుకుంది. సీఎం చంద్రబాబు సమక్షంలో ఈ ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...'ఇంధన రంగంలో అవసరమైన సైబర్ రక్షణ వ్యవస్థలను కూడా తయారు చేసుకోవాలి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు WEF ముందుకు రావడం సంతోషం. ప్రపంచం అంతా గ్రీన్ ఎనర్జీ వినియోగం గురించే ఆలోచన చేస్తోంది. 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఏపీలో ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అతితక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి చేసి సరఫరా చేయాలనేది ప్రభుత్వ ఆలోచన. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సంస్కరణలు చేసి వినియోగాన్ని పెంచగలిగాం. ఏఐ లాంటి టెక్నాలజీ వినియోగం ద్వారా విద్యుత్ పంపిణీ నష్టాలు, సరఫరా వ్యయం తగ్గించాలి. అప్పుడే ఇంధన రంగంలో సుస్థిరత సాధ్యం అవుతుంది. వ్యవసాయం, వాణిజ్యం, పరిశ్రమలు, గృహాలు ఇలా అన్నిటికీ ఇలా ప్రతి రంగానికీ విద్యుత్ అవసరమే. ఈ మేరకు విద్యుత్ డిమాండ్‌ను తట్టుకునేందుకు... మరింత విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా ప్రజలకు లాభాలు కల్గించేలా...మరింత మేలు జరిగేలా...ఎక్కడికక్కడే విద్యుత్ ఉత్పత్తి చేసుకునేలా విధానాలను కూడా తయారు చేసుకుంటున్నాం. ట్రాన్స్ మిషన్ నష్టాలను కూడా గణనీయంగా తగ్గించుకునేందుకు చర్యలు చేపట్టాం. పునరుత్పాదక విద్యుత్ రంగంలో ప్రజలకు ప్రయోజనాలు కలిగేలా వ్యవస్థలు ఉండాలి. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన కింద ఏపీలో సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టును వేగంగా చేపట్టాం."అని ముఖ్యమంత్రి వివరించారు.

### డేటా సెంటర్లకు విద్యుత్ తక్కువ ఖర్చులో ఇవ్వగలగాలి: నారా లోకేష్

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ..."ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఏపీ అభివృద్ధి దిశగా దూసుకువెళ్తోంది. 6 గిగావాట్ల సామర్ధ్యంతో డేటా సెంటర్ విశాఖకు తీసుకురావాలని ఆలోచన చేశాం. ఇప్పుడది సాకారం అయ్యింది. ఇలాంటి డేటా సెంటర్లు వినియోగించే విద్యుత్ తయారు చేయటం ఓ సవాలు. అలాగే తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ తయారు చేయటం కూడా ముఖ్యమైన అంశం. అధిక ధరలకు విద్యుత్ ఉత్పత్తి చేసి డేటా సెంటర్లకు సరఫరా చేస్తే ఖర్చులు పెరిగిపోతాయి. అందుకే ఆధునిక టెక్నాలజీలపై ఆలోచన చేసిన సీఎం చంద్రబాబు వాటిని నిజం చేస్తున్నారు.

సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ సైబర్ రెజిలియన్స్ సెంటర్ అనేది విద్యుత్ వ్యవస్థల రక్షణకు పనిచేస్తుంది. సీఎం ఆలోచన చేస్తే దానిని తక్షణం అమలు చేయాలని ఆదేశిస్తారు. అందుకే మంత్రులుగా మేమూ... అధికారులు అంతా వాటిని సాకారం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నాను." అని లోకేష్ చెప్పారు.

### గ్రీన్ ఎనర్జీలో ఏపీకి భారీగా పెట్టుబడులు : మంత్రి గొట్టిపాటి

ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... టెక్నాలజీ కోసం మాత్రమే కాకుండా... ఇంధన వ్యవస్థల రక్షణ కోసం CECRC ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏపీ 160 గిగావాట్ల గ్రీన్ విద్యుత్ ఉత్పత్తి దిశగా భారీ పెట్టుబడులు వస్తున్నాయని వివరించారు. ఈ సమయంలో విద్యుత్ వ్యవస్థల సెక్యూరిటీ చాలా ముఖ్యమని మంత్రి గొట్టిపాటి అభిప్రాయపడ్డారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీ జేరేమీ జర్గన్స్ మాట్లాడుతూ... ఏఐ ట్రాన్సిషన్ సమయంలో ఇంధన వ్యవస్థల భద్రత అత్యంత కీలకమైన అంశంగా మారిందని చెప్పారు. ఏపీలో ఇంధన భద్రత, సైబర్ సెక్యూరిటీ అంశాల్లో జాగ్రత్తలు తీసుకోవటం అభినందనీయమని చెప్పారు. విద్యుత్ ఉత్పత్తి, ఇంధన భద్రత విషయంలో భారత్‌లో వేగంగా నిర్ణయాలు జరుగుతున్నాయని... ఇలాంటి సమయంలో వ్యవస్థల రక్షణ అత్యంత కీలకమైన అంశమని వివరించారు. సామాజికంగా, ఆర్ధికంగా స్వావలంబన సాధించాలంటే ఈ తరహా కేంద్రాలు అవసరమవుతాయని జేరేమీ సూచించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ విజయానంద్ పాల్గొన్నారు.

# ఏఐ భవిష్యత్తుకు ఏపీ కేంద్రం

- ఏఐ యూనివర్సిటీ స్థాపనలో భాగస్వామ్యం కావాలని ఎల్జీ కెమ్‌కు సీఎం ఆహ్వానం
- అబుదాబి మోడల్‌కి స్ఫూర్తిగా ఏఐ యూనివర్సిటీ ప్రణాళిక
- రిషికొండలో వరల్డ్ క్లాస్ రిసార్ట్స్‌అట్మాస్పియర్ కోర్ ఆసక్తి
- గండికోటను గ్లోబల్ అడ్వెంచర్ స్పాట్‌గా మార్చే ప్రతిపాదన
- రైతు ప్రయోజనాల కోసం గ్రీన్ ఫెర్టిలైజర్లపై ఇఫ్కోతో వ్యూహాత్మక చర్చ
- ఏపీ తీరాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మార్చుతాం: కోర్డెలియా క్రూయిజెస్
- సీఐఐ సదస్సు రెండో రోజూ వివిధ సంస్థల ప్రతినిధులతో సీఎం భేటీ



**విశాఖపట్టణం, నవంబర్ 15(ఎల్లో సింగం):** సీఐఐ భాగస్వామ్య సదస్సు రెండో రోజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రముఖ సంస్థల ప్రతినిధులతో వరుసగా భేటీ అయ్యారు. ముందుగా ఎల్జీ కెమ్ చీఫ్ సస్టైనబిలిటీ స్ట్రాటజీ ఆఫీసర్ యున్జోకోతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలోని కాకినాడ లేదంటే మూలపేటల్లో ఎల్జీ కెమ్ నాఫ్తా క్రాకర్ కాంప్లెక్స్, పాలిమర్స్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ నెలకొల్పేందుకు ముందుకు రావాలని సీఎం ఈ సందర్భంగా ప్రతిపాదించారు. జేఎస్‌డబ్ల్యుతో కలిసి ఎల్జీ కెమ్ ఏర్పాటు చేయదలిచిన కాథోడ్ యాక్టివ్ మెటీరియల్ తయారీ యూనిట్‌కు పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. ఏపీ సర్క్యులర్ ఎకానమీ పాలసీలో భాగంగా ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు వీలుందని సీఎం సూచించారు. డేటా సెంటర్, ఏఐ, క్వాంటమ్... ఇలా అన్ని రంగాల్లో ఏపీ ముందుకెళ్తోందని వివరించిన సీఎం... అబుదాబి తరహాలో రాష్ట్రంలో ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని, ఇందులో భాగస్వామి కావాలని యున్జోకోను కోరారు.

### అట్మాస్పియర్ కోర్

ప్రముఖ గ్లోబల్ హాస్పిటాలిటీ గ్రూప్ అట్మాస్పియర్ కోర్ దక్షిణాసియా ఎండీ సౌవగ్య మొహాపాత్ర, గ్రూప్ ఎండీ సలీల్ పాణిగ్రాహితోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఆధునిక పర్యాటక రంగ అభివృద్ధి, ప్రీమియం లగ్జరీ హోటల్ పోర్ట్‌ఫోలియో విస్తరణ అంశాలపై చర్చించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని తిరుపతి, విశాఖపట్నం, అమరావతిలో అట్మాస్పియర్ కోర్ చేపట్టిన ప్రాజెక్టుల పురోగతి గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ మూడు ప్రాజెక్టులు వచ్చే మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని అట్మాస్పియర్ కోర్ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. గండికోటలో అడ్వంచర్ రిసార్ట్స్, అరకు-అనంతగిరిలో హిల్ రిసార్ట్స్ ఏర్పాటుకు యోచించాలని, అదేవిధంగా బొబ్బిలి-విజయనగరం కోటలను పరిశీలించి వాటిని పర్యాటకంగా ఎలా అభివృద్ధి చేయవచ్చనే దానిపై అభిప్రాయం చెప్పాలని సీఎం కోరారు. రిషికొండలో వరల్డ్ క్లాస్ రిసార్ట్స్ నిర్మించేందుకు అట్మాస్పియర్ కోర్ ప్రతినిధులు ఆసక్తి వ్యక్తం చేశారు.

### ఇఫ్కో చైర్మన్‌తో భేటీ

ఇఫ్కో చైర్మన్ దిలీప్ ననూభాయ్ సంఘానీతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమై గ్రీన్ అమ్మోనియా, హైడ్రోజన్ ఆధారిత ఫెర్టిలైజర్ ప్లాంట్ల ఏర్పాటు, రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించే అంశాలపై చర్చించారు. బయో-ఫర్టిలైజర్, బయో-స్టిమ్యులెంట్ యూనిట్ల స్థాపనకు ఉన్న అవకాశాల పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులకు మేలు చేకూరే విధంగా ఇఫ్కోతో కలిసి పనిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు.

### కోర్డెలియా క్రూయిజెస్

పర్యాటక రంగంలో ప్రముఖ సంస్థ కోర్డెలియా క్రూయిజెస్ ప్రతినిధులతోనూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ తీర పర్యాటకాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమని, ఇందుకు కోర్డెలియా క్రూయిజెస్ కలిసి రావాలని ఆ సంస్థ ప్రెసిడెంట్, సీఈవో జుర్గెన్ బైలామ్‌ను సీఎం కోరారు. విశాఖ-కాకినాడ-భీమునిపట్నం పోర్టుల నుంచి క్రూయిజ్ టూరిజం సేవలు అందించడంపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేకంగా క్రూయిజ్ టెర్మినల్ సౌకర్యాలు, బీచ్ టూరిజం, వాటర్ అడ్వెంచర్ స్పోర్ట్స్‌పై కోర్డెలియా క్రూయిజెస్ ఆసక్తి కనబరిచింది.

# ఏపీకి పారిశ్రామిక విప్లవం

- శ్రీసిటీకి 6 వేల ఎకరాల భూమి, రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు: సీఎం
- రూ.2320 కోట్ల విలువైన కొత్త ఒప్పందాలు
- రాయలసీమలో రూ.1201 కోట్లతో రేమాండ్స్ గ్రూప్ మూడు ప్రాజెక్టులు
- పారిశ్రామిక అనుమతులు వేగంగా, పాలసీలపై సానుకూల సమీక్ష
- శ్రీసిటీ రాయలసీమలో కొత్త ఎంఓయూలు.. 18,865 ఉద్యోగాలు



**విశాఖపట్నం, నవంబర్ 15(ఎల్లో సింగం):**

ఏపీ పారిశ్రామిక ప్రగతి పథంలో మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా జరుగుతున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు పలు కీలక ప్రకటనలు చేశారు. రాష్ట్రంలో ప్రముఖ పారిశ్రామిక టౌన్‌షిప్‌గా ఉన్న శ్రీసిటీకి అదనంగా 6 వేల ఎకరాల భూమిని కేటాయించనున్నట్టు వెల్లడించారు. శ్రీసిటీని రాష్ట్ర అభివృద్ధికి ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. సదస్సు రెండో రోజైన శనివారం సీఎం చంద్రబాబు పలు కార్యక్రమాల్లో పాల్గొని, రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిపై తన దార్శనికతను ఆవిష్కరించారు.

సీఐఐ సదస్సు నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు, రేమాండ్స్ గ్రూప్‌కు చెందిన 3 ప్రాజెక్టులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, శ్రీసిటీలో ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించిన 5 కంపెనీలను లాంఛనంగా ప్రారంభించారు. శ్రీసిటీలో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన పలు సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకున్నారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "భారతదేశంలోనే అత్యుత్తమ పారిశ్రామిక టౌన్‌షిప్ శ్రీసిటీ. డైకెన్, ఇసుజు, క్యాడ్బరీ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఇక్కడి నుంచే తమ ఉత్పత్తులను ప్రపంచానికి అందిస్తున్నాయి. మరిన్ని అంతర్జాతీయ కంపెనీలు శ్రీసిటీకి రావాలి. ఇప్పటికే బెల్జియం, జపాన్, యూకే, జర్మనీ, ఆస్ట్రేలియా వంటి దేశాలకు చెందిన హెల్త్‌కేర్, ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, మెడికల్ పరికరాల కంపెనీల నుంచి రూ.8.87 లక్షల కోట్ల పెట్టుబడులకు అనుమతులు ఇచ్చాం" అని తెలిపారు.

గత రెండు రోజులుగా జరిగిన సదస్సులో రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని, మొత్తంగా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించామని చంద్రబాబు వివరించారు.

"త్వరలోనే శ్రీసిటీకి మరో 6 వేల ఎకరాల భూమిని అందుబాటులోకి తెస్తాం. రాబోయే రోజుల్లో 50కి పైగా దేశాలకు చెందిన కంపెనీలు శ్రీసిటీ నుంచి పనిచేస్తాయి. తద్వారా 1.50 లక్షల మందికి ఉద్యోగాలు లభించి, శ్రీసిటీ ఒక అభివృద్ధి మోడల్‌గా మారుతుంది. దీని సమీపంలోనే ఒక ఎయిర్‌స్ట్రిప్ నిర్మించే ఆలోచన కూడా ఉంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం శ్రీసిటీ తరహా మోడల్స్ రాష్ట్రంలో మరిన్ని రావాలి. దేశంలోనే తొలిసారిగా పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ఏపీ ప్రభుత్వం ఎస్క్రో ఖాతాను ఏర్పాటు చేస్తోంది. 2028 నాటికి శ్రీసిటీని దేశంలోనే అత్యుత్తమ పారిశ్రామిక ప్రాజెక్టుగా మారుస్తాం" అని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు.

### రాయలసీమ అభివృద్ధికి బాటలు.. 20 లక్షల ఉద్యోగాల లక్ష్యం

రాయలసీమ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. "2014-19 మధ్య కాలంలోనే కియా కార్ల ఫ్యాక్టరీని సీమకు తెచ్చాం. ఇప్పుడు అదే ప్రాంతంలో డ్రోన్ సిటీ, స్పేస్ సిటీ వంటివి ఏర్పాటు చేస్తున్నాం. ఏరోస్పేస్, డిఫెన్స్ కారిడార్లు కూడా రాబోతున్నాయి. అనంతపురం జిల్లాకు రేమాండ్స్ సంస్థ రావడం శుభపరిణామం. కియా సమీపంలోనే రేమాండ్స్ ఆటో కాంపోనెంట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న లక్ష్యాన్ని వచ్చే 3-4 ఏళ్లలోనే చేరుకుంటాం. రేమాండ్స్ సంస్థ 2027 నాటికి తమ ప్రాజెక్టులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చింది. విమానాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో రేమాండ్స్ ఉత్పత్తులు తయారు చేయడం అభినందనీయం" అని అన్నారు.

### ఏపీ పాలసీలు భేష్: రేమాండ్స్ గ్రూప్ ప్రశంస

రేమాండ్స్ గ్రూప్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆ సంస్థ ప్రతినిధి గౌతమ్ మైనీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విధానాలను ప్రశంసించారు. "ఏపీలో పరిశ్రమలకు అనుమతులు చాలా వేగంగా లభిస్తున్నాయి. ఇక్కడి పారిశ్రామిక విధానాలు ఎంతో అనుకూలంగా ఉన్నాయి. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా మేము ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లోకి అడుగుపెట్టాం. ఈ రంగాల్లో మా గ్రూప్ మరింత బలోపేతం అవుతుంది" అని ఆయన వివరించారు.

### రూ.3,500 కోట్లకు పైగా కొత్త పెట్టుబడులు

రేమాండ్స్ గ్రూప్ రాష్ట్రంలో మొత్తం రూ.1,201 కోట్ల పెట్టుబడితో మూడు ప్రాజెక్టులను అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేయనుంది. రాప్తాడులో రూ.497 కోట్లతో సిల్వర్ స్పార్క్ అపారెల్ పార్క్, గుడిపల్లిలో రూ.441 కోట్లతో ఆటో కాంపోనెంట్ ప్లాంట్, టెకులోడు వద్ద రూ.262 కోట్లతో ఏరోస్పేస్ పరికరాల తయారీ యూనిట్లను నెలకొల్పనుంది. వీటి ద్వారా ప్రత్యక్షంగా 6,500 మందికి ఉద్యోగాలు రానున్నాయి.

మరోవైపు, శ్రీసిటీలో ఇంజనీరింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, ఫార్మా రంగాల్లో 12 ప్రాజెక్టుల ఏర్పాటుకు రూ.2,320 కోట్ల విలువైన ఎంఓయూలు కుదిరాయి. ఈ పెట్టుబడుల ద్వారా మరో 12,365 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ కార్యక్రమాల్లో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, సీఎస్ కె.విజయానంద్, శ్రీసిటీ ఎండీ రవి సానారెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎఐని మనమే ముందుండి నడిపించాలి

- యువతకు భవిష్యత్ సిద్ధం.. రిస్కిల్లింగ్, అప్‌స్కిల్లింగ్
- ఏఐ: 9.7 కోట్ల కొత్త ఉద్యోగాలకు బ్రిడ్జ్
- మార్పును అడ్డుకోవద్దు, రూపకల్పనలో భాగస్వామ్యం అవుదాం
- శిక్షణ, నూతన టెక్: డేటా, రోబోటిక్స్, సస్టేనబుల్ సొల్యూషన్స్
- ఏఐతో పట్టణ-గ్రామ, లింగ సమానత సాధించాలి
- ఏపీ ఫ్యూచర్ స్కిల్స్: 30,000 యువతకు ఐదేళ్ల శిక్షణ
- భవిష్యత్ ఉద్యోగాలు, స్కిల్స్, అవకాశాలు: మంత్రి లోకేష్



**విశాఖపట్నం, నవంబర్ 15(ఎల్లో సింగం):**

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఇకపై భవిష్యత్ సాంకేతికత కాదు... అది ఇప్పుడు ఇక్కడే ఉందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ – ఉద్యోగాల భవిష్యత్తు – సవాలును అవకాశంగా మార్చుకోవడం (AI and the Future of Jobs — Turning Disruption into Opportunity) అనే అంశంపై సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ ప్రాంగణంలో జరిగిన సదస్సులో మంత్రి లోకేష్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... పారిశ్రామిక విప్లవం వచ్చిన ప్రతిసారి ఉద్యోగాలు పెరుగుతాయి. ఏఐ ఇప్పుడు పరిశ్రమల పనితీరును సమూలంగా మార్చేస్తోంది, ఉత్పాదకతకు పునర్నిర్వచిస్తోంది, పని నియమాలను రాస్తోంది. ఇప్పుడు మన ముందున్న ప్రశ్న ఎఐని మనమే ముందుండి నడిపించడం, లేదా అది చూపిన మార్గంలో నడవడం.

అడ్డంకులు, అసమానతలు లేకుండా ఎఐ ద్వారా మరింత డైనమిక్ గా భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడం మన చేతిలో ఉంది. ఇందుకోసం మూడు విభాగాలుగా ఫ్రేమ్ వర్క్ ను రూపొందించుకోవాల్సి ఉంది. 1. పునఃనైపుణ్యం 2).పునఃనిర్వచించడం 3).పునరాలోచించడం (Reskill, Redefine, Reimagine). ఒకసారి నేర్చుకొని జీవితాంతం పనిచేసే కాలం పోయింది. చిరకాల అభ్యాసం ఇక విలాసం కాదు... అవసరం. రీస్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ ద్వారా రేపటి ఉద్యోగాలకు అనువైన ఎకోసిస్టమ్ ను మనం నిర్మించాలి. ఆంధ్రప్రదేశ్‌లో ఫ్యూచర్ స్కిల్స్ ప్రాజెక్ట్ ఇప్పటికే ప్రారంభమైంది. ఏఐ ఎథిక్స్, డేటా స్టోరీటెల్లింగ్, రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్, సస్టంజబుల్ టెక్నాలజీ మీద మా ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఎఐ శిక్షణ, నైతిక పర్యవేక్షణ, మానవ యంత్రాల సహకారంతో 2025నాటికి ప్రపంచవ్యాప్తంగా 9.7 కోట్ల కొత్త ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని ఒక అంచనా. భవిష్యత్ సాంకేతికలతో ఉద్యోగాలు పొందటమే కాకుండా, వాటిలో అసాధారణ, చురుకైన పాత్ర పోషించేలా మన యువతను తయారు చేయాలి.

ఎఐ సాంకేతికత భవిష్యత్తుకు ఒక బ్రిడ్జిగా ఉండాలి తప్ప అడ్డంకి కాకూడదు. ఎఐ విప్లవం పట్టణ, గ్రామాల మధ్య, పురుషులు, మహిళలు మధ్య, నైపుణ్యం కలిగిన వారు, వెనుకబడిన వారి మధ్య అంతరాలను పెంచకూడదు. భారతదేశ జనాభాలో 65శాతం మంది 35ఏళ్లలోపు వయస్కులు ఉన్నారు. ఈ డెమొగ్రఫిక్ డివిడెండ్ ను డిజిటల్ లిటరసీ, వొకేషనల్ ట్రైనింగ్, ఎంటర్ ప్రెన్యూరల్ మద్దతుతో భవిష్యత్ వ్యవస్థకు పెట్టుబడిగా మలచుకోవచ్చు. ఈ సమయంలో మనం పెద్దగా ఆలోచించాలి, తెలివిగా పని చేయాలి, తగిన శ్రద్ధ చూపాలి. భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంటుందినేతలు, పాలసీ మేకర్లు, ఉపాధ్యాయులు, పౌరులు దీనిని కొత్తమార్గంవైపు నడిపించాలి. మార్పును అడ్డుకోవడం కాదు... దాని రూపకల్పనలో మనమంతా భాగస్వాములు కావాలి. కొత్త టెక్నాలజీకి భయపడకుండా దానిని మరింత సౌలభ్యంగా మార్చుకుందామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా 'ఈజ్ ఇండియా రెడీ ఫర్ అథెంటిక్ ఏఐ' నివేదికను మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. అనంతరం నారా లోకేష్ సమక్షంలో భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ ఎండీ, సీఐఐ వైస్ ప్రెసిడెంట్ సుచిత్ర కె.ఎల్లాతో సీఐఐ ఒప్పందం కుదుర్చుకుంది. వచ్చే ఐదేళ్లలో విజయవాడలో 30వేల మంది యువతకు ఉద్యోగ నైపుణ్య శిక్షణ, కెరియర్ కౌన్సిలింగ్, ఉద్యోగాల కల్పన కోసం ఈ ఎంవోయూ చేసుకోవడం జరిగింది.

ఈ సదస్సులో సిఐఐ ప్రెసిడెంట్ రాజీవ్ మెమాని, నీతి ఫ్రంటైర్ టెక్ హబ్ చీఫ్ ఆర్కిటెక్ట్ దేబ్ జానీ ఘోష్, పోర్టులాన్స్ ఇనిస్టిట్యూట్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ సౌమిత్ర దత్తా, వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఎండి జెరేమి జుర్గెన్స్, ఎర్నెస్ట్ అండ్ యంగ్ గ్లోబల్ చీఫ్ ఇన్నొవేషన్ ఆఫీసర్ జోయ్ దేపా, కొరియా యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ షారోన్ బూటీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం.. రెడీ టు టేక్ ఆఫ్!

- ముందుకొచ్చిన ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా
- ఆకాశాన్ని చేరే ఉత్తరాంధ్ర అభివృద్ధి కల
- కనెక్టివిటీ, పర్యాటక రంగాలకు గాలి వేగం
- సీఎం చంద్రబాబు సమక్షంలో మరో కీలక ఒప్పందం

**విశాఖపట్నం, నవంబర్ 15(ఎల్లో సింగం):**

ఉత్తరాంధ్రకు మరో ఎయిర్ పోర్టు రానుంది. శ్రీకాకుళంలో నిర్మించ తలపెట్టిన గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుకు సంబంధించి ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ ఎయిర్ పోర్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మధ్య ఈమేరకు అవగాహనా ఒప్పందం కుదిరింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సమక్షంలో అధికారులు ఎంఓయూ పత్రాలు మార్చుకున్నారు. శ్రీకాకుళం జిల్లాకు ఎయిర్ పోర్ట్ రాకతో ఉత్తరాంధ్ర ప్రాంతంలో కనెక్టివిటీ పెరుగుతుందని, అలాగే పర్యాటక రంగానికి దోహదపడుతుందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అన్నారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణంతో ఈ ప్రాంతంలో ఆర్థిక వృద్ధికి ఊతం లభిస్తుందని సీఎం అన్నారు. ఎయిర్ పోర్టు నిర్మాణానికి ప్రస్తుతం స్థల పరిశీలన జరుగుతోంది. మౌలిక వసతులు, రెగ్యులేటరీ అనుమతులపై ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఏపీ ఎయిర్ పోర్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కలిసి పనిచేయనున్నాయి.

## సీఐఐ సదస్సు వేదికగా ఏపీకి పెట్టుబడుల పంట..

# రేమాండ్ ప్రాజెక్టులకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన

- సీఐఐ సదస్సు రెండో రోజు పలువురు పారిశ్రామికవేత్తలతో సీఎం భేటీ
- రూ.1201 కోట్ల రేమాండ్ ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన
- అనంతపురం జిల్లాలో మూడు యూనిట్లు ఏర్పాటు చేయనున్న రేమాండ్
- ఈ ప్రాజెక్టులతో 6,500 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు
- ఎల్జీ కెమ్, ఇఫ్కో, జపాన్, న్యూజిలాండ్ ప్రతినిధులతో చంద్రబాబు సమావేశం

విశాఖ నుంచి బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి


విశాఖపట్నం వేదికగా జరుగుతున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఏపీకి పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతోంది. సదస్సు రెండో రోజు సీఎం చంద్రబాబు.. ప్రముఖ వస్త్ర తయారీ సంస్థ రేమాండ్ గ్రూప్‌కు చెందిన మూడు ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. రూ.1201 కోట్ల పెట్టుబడితో ఈ ప్రాజెక్టులను అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేయనున్నారు. వీటి ద్వారా సుమారు 6,500 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.
ఈ వర్చువల్ శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి టీజీ భరత్‌తో పాటు రేమాండ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ మైనీ, కార్పొరేట్ డెవలప్‌మెంట్ హెడ్ జతిన్ ఖన్నా పాల్గొన్నారు. రేమాండ్ గ్రూప్.. రాప్తాడులో రూ.497 కోట్లతో సిల్వర్ స్పార్క్ అప్పారెల్ పార్క్, గుడిపల్లిలో రూ.441 కోట్లతో ఆటో కాంపోనెంట్ ప్లాంట్, టెకులోదు వద్ద రూ.262 కోట్లతో ఏరోస్పేస్ పరికరాల తయారీ యూనిట్‌ను నెలకొల్పనుంది. ఈ సదస్సులో భాగంగా సీఎం చంద్రబాబు పలు దేశ, విదేశీ కంపెనీల



ప్రతినిధులతో సమావేశం కానున్నారు. ఎల్జీ కెమ్, అట్మాస్ఫియర్ కోర్, ఇఫ్కో, కార్డెలియా క్రూయిజెస్, సుమిటోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్ వంటి ప్రముఖ సంస్థల అధిపతులతో పాటు న్యూజిలాండ్, జపాన్, మెక్సికో దేశాల ప్రతినిధులతోనూ చర్చలు జరపనున్నారు. సీఎం సమక్షంలో శ్రీసిటీలోని పలు ప్రాజెక్టులతో పాటు మరిన్ని సంస్థలతో అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు) కుదరనున్నాయి..

## తలగాం పాఠశాల చంద్రమౌళి మాస్టర్ కు ఘనంగా వీడ్కోలు

రాజాం వంగరఎల్లో సింగం
వంగర మండలం తలగాం ప్రాథమిక పాఠశాల్లో ఉపాధ్యాయుడిగా గా పనిచేస్తూ ఇటీవల జరిగిన బదిలీల్లో జడ్పీహెచ్ఎస్ కొప్పరకు బదిలీపై వెళ్లిన బొక్కెల చంద్రమౌళి కి వీడ్కోలు పలుకుతూ పాఠశాల సిబ్బంది ,విద్యార్థిని, విద్యార్థులు ఎస్ఎంసి చైర్మన్ శనివారం ఘనంగా నిర్వహించారు. బదిలీపై వెళ్లిన చంద్రమౌళి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయుడు పాత్ర కీలకమైంది అనిఅన్నారు. తాను ఏ ప్రాంతంలో ఉన్న ఈ పాఠశాల ప్రగతికి నా వంతు సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు . వీడ్కోలు పై వెళ్లిన చంద్రమౌళి మాస్టర్ సేవలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్పన్న దొర సహోపాధ్యాయులు శ్రీధర్ కొనియాడారు. అనంతరం బదిలీపై పై వెళ్లిన చంద్రమౌళి మాస్టర్ పాఠశాల విద్యార్థులకు స్నాక్స్ బాక్స లు



బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు

## నూతన గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,



కంచికచర్ల : ఎల్లో సింగం రిపోర్టార్
కంచికచర్ల టౌన్ నందు శనివారం నాడు తెదేపా నేత కాకతీయ ఫౌండేషన్ డైరెక్టర్ అట్లూరి రాఘవ (చిన్న) గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమమునకు కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు మరియు కూటమి నేతలతో కలిసి హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

## ప్రతి ఒక్కరూ చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలి'

### -చిట్వేల్ జడ్పీహెచ్ఎస్‌లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం - విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎంపీడీవో శ్రీనివాసులు

చిట్వేల్, నవంబర్ 15: ఎల్లో సింగం ప్రతినిధి
రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించాలన్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చిట్వేల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్) లో శనివారం ఘనంగా నిర్వహించారు. పరిశుభ్రత ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగింది.

**-అవగాహన కల్పన:**

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) శ్రీనివాసులు మాట్లాడుతూ, వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్యాన్ని కాపాడుతుందని తెలిపారు. చేతులు సరిగా కడగకపోవడం వల్ల జలుబు, వైరల్ ఫీవర్స్, డయేరియా వంటి వ్యాధులు వేగంగా వ్యాపించే అవకాశం ఉందని హెచ్చరించారు. కాబట్టి, విద్యార్థులందరూ చేతులను పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆయన సూచించారు.

**-చేతుల శుభ్రత తప్పనిసరి:**

మండల విద్యాశాఖ అధికారులు (ఎంఈఓ) ఖాజా మొహిద్దీన్ మరియు ఈశ్వరయ్య మాట్లాడుతూ, ప్రత్యేకంగా భోజనానికి ముందు మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత, మరియు బయట పని చేసిన వెంటనే చేతులను శుభ్రం చేసుకోవడం ఎంతో అవసరమని నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా



ఎంపీడీవో శ్రీనివాసులు విద్యార్థులకు దగ్గరుండి చేతులు ఎలా పరిశుభ్రంగా కడుక్కోవాలో ఆచరణాత్మకంగా తెలియజేశారు. అనంతరం హాజరైన అధికారులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలసి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రమణయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. దుర్గరాజు, జీవశాస్త్ర ఉపాధ్యాయిని సుహాసిని, వ్యాయామ ఉపాధ్యాయులు నాగలక్ష్మమ్మ, రమాదేవి, పంచాయతీ సిబ్బంది నరసింహులు, వెంకటేశు, బాలాజీ సహా పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుప్పం సెంట్రల్ పార్క్ సుమారు 10.కోట్లతో అభివృద్ధి



కుప్పం నవంబర్ 15ఎల్లోసింగం)
కుప్పం పట్టణంలోని సెంట్రల్ పార్క్ అభివృద్ధి పనులు శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ప్రారంభించడం జరిగింది. అమరావతి అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించిన ప్రసిద్ధ సుర్బాన కంపెనీ ద్వారా కుప్పం సెంట్రల్ పార్క్‌కు కూడా ఆధునిక మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయబడింది. కుప్పం పట్టణ నడిబొడ్డున ఉన్న రెండు ఎకరాల స్థలంలో సుమారు రూ.10 కోట్ల వ్యయంతో సెంట్రల్ పార్క్‌ను ఆధునీకరించే పనులు చేపట్టనున్నారు. ఇందులో నడక మార్గాలు, హరితావరణం, పిల్లల వినోద పార్క్, సౌకర్య వంతమైన కూర్చునే ప్రదేశాలు, అలంకరణ లైటింగ్ వంటి అనేక ఆధునిక సదుపాయాలను ఏర్పాటు చేయనున్నారు,ఈ కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో రాజాం అభివృద్ధి

రాజాం ఎల్లో సింగం
అందరి సహకారంతో రాజాం ను అభివృద్ధి పథంలో నడిపిద్దాం. అని రాజాం మున్సిపల్ కమీషనర్ రామచంద్రరావు అన్నారు. శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానికంగా జరిగిన పలు స్వచ్ఛత. కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సంస్థ రాజాం యూనిట్ చైర్మన్ కొత్తా సాయి ప్రశాంత్ కుమార్, సభ్యులు ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్. శిమకుర్తి ప్రసాదరావు, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసరావు, శానిటరీ ఇనె స్పెక్టర్ చేగొండి ప్రసాద్. ఏఈ వెంకట రామరాజు, మెప్మా టిఎంసి రమేష్, సచివాలయాల ఉద్యోగులు, శానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, అభివృద్ధి లో స్వచ్ఛంద సంస్థలు పోషించే పాత్ర చాలా



కీలకమైనదన్నారు. రాజాం అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న సాయి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, మానవత, రెడ్ క్రాస్ ల తరపున అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు.

# ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేయడమే మా లక్ష్యం

- ◆మా దార్శనికతకు కార్యరూపం ఇచ్చే సంస్థగా ఆర్ టిఐ హెచ్
- ◆ఏపీని భారత్ టెక్ రాజధానిగా మార్చడమే మా ధ్యేయం
- ◆ఆర్ టిఐహెచ్ పై సమ్మిట్ లో మంత్రి నారా లోకేష్
- ◆నారా లోకేష్ సమక్షంలో 6 సంస్థలతో ఎంవోయూ

విశాఖ నుంచి బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు ఒక కీలక మలుపులో ఉంది. అభివృద్ధి, పరిపాలన, భాగస్వామ్యాన్ని నేడు ఇన్నోవేషన్ నిర్ణయిస్తోందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆర్ టిఐహెచ్ %-% వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్ %-% ఇన్నోవేషన్, ఇంక్లూజన్ అండ్ ఇంపాక్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (%ా×ఎ ఖఅస ాఅవ ఖ్రీఎఅశ్రీఎ ాఅవ జుత్‌తీవజూతీవఅవబతీ - ×అఅశీజుఖ్ఱశీఅ, ×అఎశ్రీబంఱశీఅ, ఖఅస ×ఎజుఞఛ్ఖ్ టశీతీ-ూా%) అనే అంశంపై సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ లో జరిగిన సదస్సులో మంత్రి లోకేష్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలన్నది మా విజన్. దీనిని కొంతమందికి మాత్రమే దక్కే హక్కుగా కాకుండా ఆచరణీయ మార్గంగా చూడాల్సి ఉంది. 2029నాటికి ఆంధ్రప్రదేశ్ ను ఇన్నొవేషన్ ఆధారిత రాష్ట్రంగా మార్చాలని మేము కోరుకుంటున్నాం. ఈ రంగంలో 20వేలకు పైగా స్టార్టప్ లు, లక్ష ఉద్యోగాలు, 10 ప్రధాన రంగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లను ఏర్పాటు చేయడం మా లక్ష్యం. ఇది కేవలం స్టార్టప్ ల సంఖ్య గురించి మాత్రమే కాదు. విద్యార్థులు, ఎంఎస్ఎంఇలు, భారీ పరిశ్రమలు, ప్రభుత్వంతో సహా అందరిలోనూ ఇన్నోవేషన్ మైండ్ సెట్ కల్పించే మా ప్రధాన ధ్యేయం.

**మీ కలలు నిజం కావాలంటే ముందు కలలు కనాలి**

మీ కలలు నిజం కావాలంటే ముందు కలలు కనాలని ఏపీజే అబ్దుల్ కలాం గారు చెప్పారు. 90వ దశకంలో చంద్రబాబునాయుడు గారు కూడా ఇంటికో ప్రొఫెషనల్ గురించి మాట్లాడారు. ఈ రోజు కుటుంబానికో పారిశ్రామికవేత్త గురించి మాట్లాడుతున్నారు. ప్రతిభను గ్రామస్థాయిలోనే గుర్తించి వారి ఆలోచనను పెంచడంతో పాటు వాటిని అమలుపరిచే విధంగా కృషిచేయడం జరుగుతుంది. పెద్ద కంపెనీలు ఎప్పుడూ పెద్ద పెద్ద కార్యాలయాల్లో ఉద్భవించలేదు. సమాజంలోని సమస్యల నుంచి ఉద్భవించాయి. ఇక్కడ కూడా అలాంటి ఎంతోమంది ఉన్నారు. మాకు కావాల్సింది కూడా అదే. ఈ ప్రయాణంలో భాగస్వామ్యం కావాడం, యువ వ్యాపారవేత్తలను నడిపించడం, వారికి శిక్షణ ఇవ్వడం, తగిన వేదిక కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. మా దార్శనికతకు కార్యరూపం ఇచ్చే సంస్థగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (%ా×ఎ%) పనిచేస్తుంది. ప్రభుత్వం, పరిశ్రమ, విద్యాసంస్థలు, పెట్టుబడిదారులు ఆవిష్కర్తలను కలిపే ఒక వేదిక ఇది. వీటిద్వారా డీసెంట్రలైజ్డ్ ఇన్నోవేషన్ ను ప్రోత్సహిస్తాం. ప్రతి హబ్ అండ్ స్పోక్ కేంద్రాలు కార్పోరేట్, అకడమిక్ పార్టనర్ల ఆధ్వర్యంలో ఉంటాయి. దీనివల్ల ప్రజా%-%ప్రైవేట్ భాగస్వామ్యంతో బలమైన ఇన్నోవేషన్ నెట్‌వర్క్ రూపుదిద్దుకుంటుంది. ఆర్ టిఐహెచ్ ద్వారా మన దగ్గర ప్రస్తుతం పూర్తిస్థాయిలో స్టార్టప్ లైఫ్‌సైకిల్ ఉంది. ఐడియా డిస్కవరీ, ఫ్యూచర్ ఫౌండర్స్, కేటలిస్టు, వెలాసిటీ ల్యాబ్స్ ద్వారా వేగంగా అభివృద్ధి సాధించడమే మా లక్ష్యం. %ూా×జ, వీ×చీజు% ద్వారా ప్రోటోటైపింగ్, గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ యూనిట్ల ద్వారా ఇంక్యూబేషన్ చేపడతాం.





**ఆంధ్రప్రదేశ్‌ను భారత్ కు టెక్ రాజధానిగా మారుస్తాం**

మేం పరిపాలనలో కొత్తధనాన్ని నేరుగా ప్రవేశపెడుతున్నాం. ఆంధ్రప్రదేశ్‌ను భారత్ కు టెక్ రాజధానిగా మారుస్తాం. కోఇన్నొవేటర్స్, స్టార్టప్‌లకు ప్రభుత్వం తొలి కస్టమర్ గా ఉంటుంది. ఆర్ టిఐహెచ్ %+శీజువఎఫ్ట్ర% ద్వారా వాస్తవిక సమస్యలను గుర్తించి వెనువెంటనే పరిష్కరిస్తాం. హ్యాకథాన్‌లు నిర్వహించి స్టార్టప్‌లు అమలు, స్కేల్ చేయగలిగే సొల్యూషన్‌లు అందిస్తాం. ఇది కొత్త మోడల్ ం ప్రజా సమస్యల ఆధారంగా పరిష్కారాలకు ఇన్నొవేషన్స్ ను ప్రోత్సహిస్తాం. ఆంధ్రప్రదేశ్ ప్రపంచంలో గుర్తింపు పొందాలన్నదే మా లక్ష్యం. ముఖ్యంగా ఇక్కడ ప్రారంభించి ప్రపంచాన్ని గెలవాలనుకునే మహోన్నత లక్ష్యం కలిగిన కొత్తతరం ఎంటర్ ప్రెన్యూర్స్ కోసమే ఈ ప్రయత్నం. వన్ ఫ్యామిలీ %-% వన్ ఎంటర్ ప్రెన్యూర్ అన్నది కేవలం నినాదం కాదు... ఇది కొత్త అభివృద్ధి నమూనా. దీన్ని సాధించేందుకు, %ూా ×అఅశీజుఖ్ఱశీఅ డ ఞఛతీబజూ ాశీశ్రీఱఎఎ% 2024 ను ప్రవేశపెట్టాం. విద్యార్థి దశ నుంచి వ్యాపారవేత్తగా ఎదిగేందుకు ఇందులో స్పష్టమైన మార్గాలు ఉన్నాయని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

**నారా లోకేష్‌సమక్షంలో6 సంస్థలతో ఎంవోయూ**

మంత్రి నారా లోకేష్ సమక్షంలో 6 సంస్థలతో ఎంవోయూలు కుదుర్చుకోవడం జరిగింది. ఏపీ వాగ(%ూా వాూ+ూా%), స్టార్టప్ యూఏఈ, క్వాంటమ్ ఏఐ, %ూా×వీ/ూా×+%, స్టార్టప్ రన్ వే, ఆర్‌ఆర్ పీ(%=ా%) ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకోవడం జరిగింది. ఆర్‌ఆర్ పీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ రూ.10వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ కార్యక్రమంలో ఆర్ టిఐహెచ్ సిఇఓ పి.ధాత్రి రెడ్డి, టాటా ఇన్నొవేషన్ గ్రూప్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రవి అరోరా, బ్లాక్ బక్ కో ఫౌండర్ రాజేష్ యాబాజీ, ఎండియా పార్టనర్స్ ఎండి సతీష్ ఆంధ్ర, ప్రొఫెసర్ రమేష్ లోకనాథన్, గ్లోబల్ అలయెన్స్ ఫర్ మాస్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ (%+ూావీజు%) కో ఫౌండర్ మదన్ పాడకి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంపై నమ్మకంతోనే

## ప్రముఖ కంపెనీలు తరలివస్తున్నాయి

విశాఖపట్నం ఎల్లో సింగం న్యూస్

కూటమి ప్రభుత్వంపై నమ్మకంతోనే ప్రముఖ కంపెనీలు తరలివస్తున్నాయని ప్రముఖ పారిశ్రామికవేత్త కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు కొనియాడారు.విశాఖపట్నంలో సీఐఐ సమ్మిట్ పార్ట్నర్ షిప్ - 2025 కార్యక్రమం చివరి రోజు అయినా రెండవ రోజుకు చేరుకుంది. రెండవ రోజు కూడా సమ్మిట్ పార్టనర్ షిప్ కార్యక్రమంలో విక్కుర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఐఏఎస్ అధికారులు అజయ్ జైన్, అమ్రపాలి లతో విక్కుర్తి శ్రీనివాస్ కొద్దిసేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం పెట్టుబడుల కోసం ఏర్పాటుచేసిన సిఐఐ పార్ట్నర్ షిప్ సమ్మిట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కూటమి నేతృత్వంలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై నమ్మకంతోనే ప్రముఖ కంపెనీలు తరలివచ్చి లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రముఖ



కంపెనీలు పెట్టుబడులు పెట్టడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో జరిగిన పార్టనర్ షిప్ సమ్మిట్ ల అన్నీటికంటే 2025 లో జరిగిన సమ్మిట్ కు పెద్ద ఎత్తున స్పందన రావడం పట్ల విక్కుర్తి శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు.

# కుప్పం మండల ఐటీ డిపిప్రధాన కార్యదర్శిగా గోనుగూరు వి, పవన్ కుమార్ నియామకం

కుప్పం నవంబర్ 15(ఎల్లోసింగం)



రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆసిస్సులతో ఏంఎల్ సి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ,రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్, నియోజకవర్గ ఇంచార్జి పి ఎస్ మునిరత్నం , పికెఎం-యుడిఏ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు ఏపిఐఐ సీ డైరెక్టర్ ప్రేమకుమార్ ,మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్ కుప్పం మండల నాయకులు అందరి సహకారం తో ఈరోజు కుప్పం మండల ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి గా గోనుగూరు గ్రామ వాసి టీడీపీ యువ నాయకులు వి పవన్ కుమార్ కి అవకాశం కల్పించడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన స్థానిక నాయకులు ప్రజలు ముఖ్యమంత్రి కి ధన్యవాదములు తెలియచేయ చేస్తూ వారికి రుణపడి ఉంటానని తెలియజేసారు

# పరిశుభ్రత పై అవగాహన

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

వ్యక్తిగత సామాజిక పరిశుభ్రత పై ప్రతివారు అవగాహన కలిగి ఉన్నప్పుడే ఆరోగ్య సమా జాన్ని నిర్మించుకోవచ్చునని నాయుడువల స ప్రాథమికోన్నత పాఠశాల ఇన్ ఛార్జ్ ప్రధా నోపాధ్యాయులు జె సి రాజు విద్యార్థులకు సూచించారు.శనివారం పాఠశాలలో స్వ చ్ఛంధ్రా,స్వర్ణాంధ్రా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో భాగంగా ప్రతి రోజు స్నానం చేయడం, సబ్బుతో చేతులను శు భ్రపరచుకోవటం, గోళ్లను కత్తిరించుకోవటం,జుట్టును శుభ్ర పరచుకోవటం, ప్రతి రోజు పల్లును తోము కోవటం,దుస్తులను శు భ్రపరచుకోవటం ప్రతి వారు చేయాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత పను లని అన్నారు. అలాగే సమాజ శుభ్రతలో భాగంగా వ్యక్తి గత, పర్యావరణ,ఆహార, నీటి,శ్వాస కోశ పరిశుభ్రత పై అవగాహన కలిగినప్పుడే సమాజం ఆరోగ్యంగా ఉంటా యని విద్యార్థులకు



అవగాహన కల్పించా రు.విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటి స్తూ సమాజ పరిశుభ్రతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు రమణ విద్యార్థులచే పరి శుభ్రత పై స్వచ్ఛాంధ్రా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రోజమ్మ, జగదీశ్వరి ,విద్యార్థులు పాల్గొన్నారు..

# నూతన వధువును అక్షింతలు వేసి ఆశీర్వదించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



కంచికచర్ల : ఎల్లో సింగం రిపోర్టార్

కంచికచర్ల టౌన్ అరుంధతి కాలనీ నందు శేషు గోపాలరావు (మాస్టారు) కుమార్తె వివాహ వేడుక సందర్భంగా కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు మరియు కూటమి నేతలతో కలసి హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి నూతన వధువు సంహిత ను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బిర్సా ముండా 150వ జయంతి ముగింపు వేడుకలు

## జన్ జాతీయ గౌరవ దినోత్సవ ముగింపు వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
దర్తీ అబా భగవాన్ బిర్సా ముండా 150 జయంతిని పురస్కరించుకుని జన్ జాతీయ గౌరవ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నా మని జిల్లా కలెక్టర్ డా ఎన్. ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక గిరిజనాభివృద్ధి సంస్థ ఆవరణలో ఏర్పాటు చేసిన బిర్సా ముండా 150 వ జయంతి ముగింపు కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బిర్సా ముం డా గిరిజనుల స్వాతంత్రం కోసం అంగ్లేయు లతో యుద్ధం చేసి వారికి స్వేచ్ఛను కలిగిం చారన్నారు. అనేకమంది పుడుతుంటారు చనిపోతుంటారు కానీ కొంతమంది మాత్ర మే తమ వారికి కోసం నిలబడి పోరాడి ఎ న్ని కష్టాలోచ్చినా, ఎన్ని నష్టాలోచ్చినా అ వన్నీ తాము భరించి వాళ్ళు బాగుండాలనే నిస్వార్ధమైన సేవతో, నిస్వార్ధమైన పోరాటం చేసే వ్యక్తులు కొంతమందే ఉంటారని కలెక్టర్ తెలిపారు. ఎం చేయాలో, ఎలా ముందుకు వెళ్లాలో కూడా తెలీని ఆరోజుల్లో బిర్సా ముండా లాంటి వారి అద్భుతమైన పోరాట పటిమతో తమ వారి కోసం ప్రాణాలను సై తం లెక్కచేయకుండా పోరాటాలు చేసారని గుర్తు చేశారు. అలాగే గిరిజన స్వాతంత్ర స మరయోధుల్లో స్మరించుకోవాల్సిన వారు ఉన్నారని అల్లూరి సీతారామరాజు, గంటం దొర, గాము మల్లు దొర అల్లూరి సీతారామ రాజు ఉండేవారని అలాగే వారితో పాటు చెం చుల నుండి ఇద్దరు గతంలో పోరాటం చేశా రని ఇటీవల గుర్తించడం జరిగిందన్నారు. కొడిమల బయన్న, హనుమంతప్ప కూడా అటవీ ప్రాంతాల్లో ఉండి,అంగ్లేయులకు చదు వుకున్నవారు కూడా లొంగిపోతున్న రోజుల్లో వారితో పోరాటం చేసిన మహానుభావులని కలెక్టర్ అన్నారు. అటువంటి వారి సేవలను గుర్తు చేసుకోవడం మన బాధ్యతని అన్నా రు. ఈనెల 1 నుండి 15 వరకు ఇలాంటి గొ ప్ప వాళ్ళను గుర్తించుకోవడానికి, స్మరించు కోవడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమం ఏర్పా టు చేసిందన్నారు.వారి స్ఫూర్తితో మనం మ న కుటుంబాలను జాగ్రత్తగా చూసుకోవాల న్నారు. పెళ్లి చేసుకునేటప్పుడు సికిల్ సెల్ ఉందో లేదో తెలుసుకోవాలన్నారు. ఒకరికి ఉండి ఇంకొకరికి లేకపోతే వారి పిల్లలకు రాదని, ఇద్దరికీ ఉంటే వారికి పుట్టబోయే పిల్లలకు కూడా వస్తుందని అందుకని పెళ్ళికి ముందే వైద్య పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి సూచించారు. మనం మ ఆరోగ్యంగా ఉండడంతో పాటు కుటుంబం, గ్రామం కూడా ఆరోగ్యవంతంగా ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. బహి రంగ మల,మూత్ర విసర్జన మానేయాలని, మరుగుదొడ్లను వినియోగించడం వల్ల గ్రామం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ప్రతీ గ్రామంలోనూ పారిశుధ్య కార్మికులు అందుబాటులో ఉన్నారని, ఆరోగ్యానికి సంబందించి ఆశా వర్కర్లు మీ ఇంటికే వచ్చి వైద్యం చేస్తున్నారని వివరించారు. అన్ని సౌకర్యాలు ఉన్నా మనం చేసే చిన్న చిన్న పొరపాట్ల వల్ల అనారోగ్య సమస్యలు వస్తు న్నాయని, మన అలవాట్లే మన శత్రువుల ని, అలాంటి చెడు అలవాట్లను



మానేస్తే ఆరోగ్యంగా ఉంటామని జిల్లా కలెక్టర్ ప్రభా కర్ రెడ్డి పేర్కొన్నారు.పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే వ్యక్తిగత శుభ్రత ముఖ్యమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని స్వచ్ఛంధ్రా, స్వర్ణాంధ్రా కార్యక్రమా లు చేయిస్తున్నారని, అందులో భాగంగా ఈరోజు వ్యక్తిగత శుభ్రత పైన కార్యక్రమం చేపట్టడం జరిగిందని కలెక్టర్ అన్నారు. మన తో పాటు మన చుట్టు ఉండే పరిసరాలను కూడా పరిశు భ్రంగా ఉండేలా చూసుకోవా ల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందన్నా రు. ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ అడ్వజరీ కౌన్సిల్ సభ్యులు తేజోవతి మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగఫలం మన స్వతంత్రమని అన్నారు. స్వతంత్ర పోరా టంలో గిరిజన నాయుకులు బిర్సా ముండా ఉండటం ఎంతో గర్వకారణమని పేర్కొన్నా రు. గిరిజనుల హక్కుల కోసం పోరాడిన గొ ప్ప వ్యక్తి బిర్సా ముండా అని కొనియాడా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి గిరిజన లబ్ధిదారులకి ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అదనపు ప్రాజెక్టు అధికారి మురళీధర్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యుటీ డైరెక్టర్, గిరిజన సలహా సంఘ మండలి సభ్యులు కృష్ణ బాబు, ట్రైకార్ సభ్యులు లావణ్య తదితరులు పాల్గొన్నారు...

# విశాఖపట్నం A1 గ్రాండ్ కన్వెన్షన్‌లో బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాలు

**రంపచోడవరం నవంబర్ 15 (ఎల్లో సింగం ప్రతినిధి):**
విశాఖపట్నం %ూ%1 గ్రాండ్ కన్వెన్షన్‌లో ఆదివాసీ ఐక్యత, హక్కుల పరిరక్షణ, గిరిజన గౌరవం ప్రతిఫలించేలా బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాలు శోభాయమానంగా నిర్వహించబడ్డాయి. గిరిజన ఉద్యమ చరిత్రలో చిరస్మరణీయమైన బిర్సా ముండా సేవలకు దేశవ్యాప్తంగా ఘన నివాళులు అర్పిస్తున్న సందర్భంలో విశాఖలో జరిగిన ఈ వేడుకలకు విపరీతమైన ప్రజాశ్రద్ధ లభించింది.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర విమానయాన శాఖ మంత్రి శ్రీ రామ్ మోహన్ నాయుడు, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి గుమ్మడి సంధ్యారాణి, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ శ్రీ కిడారి శ్రావణ్ కుమార్ హాజరై జయంతి ఉత్సవాలకు మరింత గౌరవం తీసుకువచ్చారు. వేదికపై నేతలు బిర్సా ముండా చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన త్యాగం, సేవ, పరాక్రమాన్ని స్మరించారు.బిర్సా ముండా స్వాతంత్ర్య పోరాటాన్ని మాత్రమే కాదు, గిరిజనుల ఆత్మగౌరవాన్ని రక్షించడానికి నడిచిన మహోన్నత దారిని దేశం ఎప్పటికీ మరిచిపోదని వారు పేర్కొన్నారు.

**మంత్రి రామ్ మోహన్ నాయుడు ప్రసంగం:**
కేంద్ర మంత్రి రామ్ మోహన్ నాయుడు మాట్లాడుతూ, “గిరిజన సమాజ అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ ప్రాధాన్య లక్ష్యం. బిర్సా ముండా చూపిన ధైర్యం, నాయకత్వం నేటి తరానికి మార్గదర్శకం. గిరిజన ప్రాంతాల మౌలిక సదుపాయాల విస్తరణ, విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో కేంద్రం పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతోంది,” అని తెలిపారు.

**మంత్రి సంధ్యారాణి సందేశం:**
రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ,“గిరిజనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తున్న ప్రత్యేక కార్యాచరణ పథకాలు అన్ని జిల్లాల్లో ప్రభావవంతంగా అమలు అవుతున్నాయి. బిర్సా ముండా జయంతిని ‘గిరిజన జాతీయ గౌరవ దివస్’గా అలంకరించడం గిరిజన సమాజ పట్ల ప్రభుత్వం చూపుతున్న గౌరవానికి నిదర్శనం,” అన్నారు.




**చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ వ్యాఖ్యలు:**
గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ,
“గిరిజనుల ఆర్థిక శక్తివంతీకరణ మా ప్రధాన లక్ష్యం. అడవి వనరుల ప్రాసెసింగ్, మార్కెటింగ్, కో-ఆపరేటివ్ వ్యవస్థ బలోపేతం, గిరిజన యువత నైపుణ్యాభివృద్ధి వంటి పథకాలను వేగంగా అమలు చేస్తున్నాం,” అని వివరించారు.కార్యక్రమంలో గిరిజన కళారూపాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, యువత ప్రతిభ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సదా భార్గవి, అధికారులు గిరిజన నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు భారీగా పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# దైనంధిక జీవితంలో శుభ్రతే ప్రదానం- జిల్లా కలెక్టర్ డా ఎన్. ప్రభాకర రెడ్డి

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
దైనంధిక జీవితంలో శుభ్రతే ప్రదానమని జిల్లా కలెక్టర్ డా ఎన్. ప్రభాకర రెడ్డి అన్నారు. శనివారం స్వచ్ఛాంధ్రా-స్వర్ణంధ్రా కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ లో జిల్లా వైద్య ఆరోగ్యం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ నెలా మూడవ శనివారం స్వచ్ఛాంధ్రా- స్వర్ణంధ్రా కార్యక్రమా న్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహిం చాలని తెలిపారు.పరిశుభ్రతతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరు స్వచ్ఛాంధ్రా - స్వర్ణంధ్రా సంకల్పంలో భాగస్వామి కావాలని సూచించారు.జిల్లాలో శానిటేషన్, వ్యర్థాల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం కీలక మని ఆయన పేర్కొన్నారు.భోజనానికి ముందు తరవాత చేతులు శుభ్రపరచుకో వాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భం గా వైద్య విద్యార్థినులు స్వచ్ఛాంధ్రా - స్వర్ణం ధ్రా కార్యక్రమంపై వేసిన డ్రాయింగ్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ ధర్మ చంద్రా రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా ఎస్. భాస్కర రావు, సహాయ వైద్య ఆరోగ్యశాఖాధికారి వినోద్, జిల్లా మలేరియా అధికారి జగన్మోహ న్ రావు, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ యం. శ్యామల, జిల్లా విద్యాశాఖాధికారి రాజ్ కుమార్, కలెక్టరేట్




పరిపాలనాధికారి చిన్నారావు,హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీరామమూర్తి, రెవిన్యూ సిబ్బంది,వైద్య కళా శాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నా రు..

# డిశంబర్ 13న జాతీయ లోక్ అదాలత్



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
డిసెంబర్ 13 న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదరరావు అన్నారు. శనివారం జిల్లా కోర్టు సమావేశ మందిరంలో పోలీసు శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ లోక్ అదా లత్ కార్యక్రమంలో కేసులను ఇరువురి అం గీకారంతో రాజీ చేయడం జరుగుతుందని అందుకు తగిన బందోబస్తును ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులకు జడ్జి సూచించారు. కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న కేసులను సామరస్యపూర్వకంగా పరిష్క రించడానికి లోక్ అదాలత్ కార్యక్రమం ఉప యోగపడుతుందని జడ్జి తెలిపారు. సివిల్, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, మోటార్ ప్రమాద పరిహార కేసులు, ఇతర వివాదాల ను లోక్ అదాలత్ లో పరిష్కరించడం జరు గుతుందని పేర్కొన్నారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు కేసులను రాజీ చేసుకోవడం వల్ల ఖర్చులు తగ్గుతాయని, మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరిగే కన్నా కేసులను సామరస్యం పరిష్కరించు కుని రాజీ చేసుకోవడమే ఉత్తమ మార్గమని తెలిపారు. కోర్టుకు ఎటువంటి ఫీజు చెల్లించ కుండా, కేసులు రాజీ చేసుకోవచ్చని సూచిం చారు.లోక్ అదాలత్ లో బాధితులకు న్యా యం త్వరగా లభించే అవకాశం ఉంటుంద ని ప్రతీ కాక్షిదారుడు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.ఈ సమావే శంలో పోలీసు శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్, న్యాయవాదులు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# న్యాచురల్ ఫార్మింగ్‌లో ఏపీకి ప్రపంచ గుర్తింపు

**-పరిశ్రమల అభివృద్ధికి బాటలు వేస్తున్న కూటమి ప్రభుత్వం**

**-విశాఖపట్నంలో సీఐఐ సదస్సు విజయవంతం**

**-పెట్టుబడిదారుల విశ్వాసానికి కొత్త ఊపిరి**

**-వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**






విశాఖపట్నం, ఎల్లో సింగం

విశాఖపట్నంలో జరిగిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ (%జ××%) భాగస్వామ్య సదస్సులో మాట్లాడిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు, వ్యవసాయ బలోపేతం ద్వారానే పారిశ్రామిక రంగం అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర %+ూణూ%లో 35 శాతం ప్రాథమిక రంగం నుంచే వస్తుందనడం ద్వారా వ్యవసాయ ప్రాధాన్యతకు మరోసారి నిదర్శనం లభించిందని చెప్పారు. వ్యవసాయ రంగంలో జరుగుతున్న విప్లవాత్మక మార్పులతో ఆంధ్రప్రదేశ్ దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. ఫామ్ మెకనైజేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్ల వినియోగం రైతుల ఖర్చులను భారీగా తగ్గించి, లాభదాయకతను పెంచుతోందని వివరించారు. రసాయనాలు లేని సహజ వ్యవసాయ ఉత్పత్తులకు గల డిమాండ్ పెరుగుతుండటంతో, సహజ వ్యవసాయాన్ని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. తొమ్మిదేళ్ల క్రితం ముందుచూపుతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన న్యాచురల్ ఫార్మింగ్, నేడు ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిందని అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. వ్యవసాయ రంగంలో పెట్టుబడి ఖర్చులు తగ్గించడం, మార్కెటింగ్ సదుపాయాలు మెరుగుపరచడం తమ ప్రధాన లక్ష్యాల్లో ఒకటిగా ఉందని మంత్రి పేర్కొన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషించే ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు.

**సీఐఐ సదస్సు పెట్టుబడుల ప్రవాహానికి శ్రీకారం**

సీఐఐ సదస్సు విజయవంతం కావడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖామాత్యులు నారా లోకేశ్ కీలక పాత్ర పోషించారని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు సీఎం చంద్రబాబు యూఏఈలో, మంత్రి లోకేశ్ లండన్‌లో పెట్టుబడిదారులతో చేసిన చర్చలు రాష్ట్ర నమ్మకాన్ని పెంపొందించాయని తెలిపారు. రాష్ట్రం మరియు కేంద్రం మధ్య నెలకొన్న సత్సంబంధాల వల్ల పెట్టుబడులకి మరింత అనుకూల వాతావరణం ఏర్పడిందని, కేంద్ర ప్రభుత్వం కూడా పలు నిబంధనలను సడలిస్తూ సహకరిస్తోందని చెప్పారు. '%ూఅవ ఝశ్రీశ్రీ - ూఅవ ణఝశ్రీ%' భావనతో ప్రభుత్వం పనిచేస్తుండటం వలన పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు '%ూజూవవస శీట ణశీఱఅస్త్ర దీబంఱఅవం౦%' విధానాన్ని అమలు చేస్తూ కేవలం 45 రోజుల్లో పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసే వ్యవస్థ అమల్లోకి వచ్చిందని తెలిపారు.

**రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు.. పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు**

రెండు రోజుల సీఐఐ సదస్సు ఫలితంగా రాష్ట్రంలో రూ. 13 లక్షల కోట్లు పైబడిన పెట్టుబడులు సమకూరగా, 112 ప్రాజెక్టులు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరగడం రాష్ట్ర పురోగతికి శుభ సంకేతమని మంత్రి చెప్పారు. ఈ పెట్టుబడులు ఏపీ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు సృష్టిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రీన్ ఎనర్జీ, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, స్పేస్, డిఫెన్స్, టూరిజం వంటి రంగాల్లో భారీ పెట్టుబడులు రావడం అభివృద్ధికి నాంది పలుకుతుందని వివరించారు. సదస్సుకు రెండు నెలల ముందుగానే సమగ్ర ప్రణాళికతో ఏర్పాట్లు చేసిన ప్రభుత్వ యంత్రాంగాన్ని మంత్రి అచ్చెన్నాయుడు అభినందించారు.

## పరిసరాల పరిశుభ్రత ముఖ్యం- వ్యక్తిగత శుభ్రత పాటించాలి

### స్వచ్ఛాంధ్రా- స్వర్ణాంధ్రా కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :-

సమాజం బాగుండాలంటే- ప్రతీ ఒక్కరు ఆరోగ్యంగా జీవించాలంటే మనం నివశించే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం కురుపాం లోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో ఏర్పా టు చేసిన స్వచ్ఛాంధ్రా- స్వర్ణాంధ్రా కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ డా ఎన్. ప్రభాకర రెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకు రావాలంటే గ్రామాలు అభివృద్ధి చెందాల న్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమం త్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమం త్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో ప్రజలందరూ స్వచ్ఛాంధ్రా- స్వర్ణాంధ్రా కార్యక్రమంలో పా ల్గొనాలని ఆమె కోరారు. ప్రతీ నెలా మూడ వ శనివారం జరిగే స్వచ్ఛాంధ్రా- స్వర్ణాంధ్రా కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను తెలుసు కోవాలని ఆమె తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని, చేతులు ఎప్పటికప్పు డు శు భ్రపరచుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా ఎన్. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛాంధ్రా- స్వర్ణాంధ్రా కార్యక్రమంలో భాగంగా ఈనెల వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కలిగించడం జరుగు తుందన్నారు. గత నెల నుండి వ్యక్తిగత శుభ్రతపై ముస్తాబు అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. వ్యక్తిగత శు భ్రతే మన వ్యక్తిత్వాన్ని తెలియజేస్తుందన్నారు. చదువుకునే పిల్లలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండాలన్నారు. మీరు మీ గ్రామాల్లో ఎలా ఉన్నారో



అలానే పాఠశాలలో కూడా ఉంటే పాఠశాల వల్ల మీకు ఉపయోగం ఏముంటుంది,ఏ విషయాన్నైనా అర్థం చేసుకుంటేనే చదువు మీకు ఉపయోగ పడుతుందని, అర్థం చేసుకోకపోతే చదువుకున్నా ఉపయోగం ఉండదని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. పరీక్షల కోసం బట్టిపట్టి చదివితే సర్టిఫికెట్ వస్తుంది గానీ చదువు యొక్క ప్రాముఖ్యత తెలియదని కలెక్టర్ పిల్లలకు హితవుపలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు, సర్వ శిక్షాభియాన్ ఏపిసి తేజేశ్వరరావు, మండల విద్యాశాఖా ధికారి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నా రు..

## పార్కు అభివృద్ధికి భూమి పూజ


కుప్పం నవంబర్ 15/ ఏల్లో సింగం



కుప్పం పట్టణ నడిబొడ్డులోని జమీందారు పార్కు అభివృద్ధికి శనివారం నాడు పురపాలక సంఘం అధ్యక్షులు సెల్వరాజు ఆధ్వర్యంలో కమిషనర్ శ్రీనివాసరావు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, పీకే ఏం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబులు విచ్చేశారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించి పార్కు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ స్వర్ణ కుప్పం సాధనకు రాష్ట్ర ముఖ్యమంత్రి ధారా చంద్రబాబు నాయుడు విశేష కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా పట్టణ అభివృద్ధికి పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజల సౌకర్యార్థం పట్టణ నడిబొడ్డులోని శ్రీ రాజావారి పార్కు అభివృద్ధికి ప్రభుత్వం 10 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినట్టు తెలిపారు. ఈ నిధులను వెచ్చించి పార్కును ఆధునీకరించనున్నట్టు తెలిపారు. పార్కు అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని, అమరావతి అభివృద్ధికి ప్రణాళికలు రచించిన సుర్భాన సంస్థ వారి ప్రణాళిక ప్రకారం పార్కు అభివృద్ధి జరుగుతుందన్నారు. ఆధునిక పార్కు నందు నడక మార్గాలు, హరితావరణం, ప్రత్యేక పిల్లల ఆట స్థలం, ప్రజలకు సౌకర్యవంతమైన, విలాసవంతమైన కూర్చునే స్థలం, విద్యుత్ దీపాల అలంకరణలు వంటి ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం మాజీ అధ్యక్షులు డాక్టర్ సుధీర్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, హరితావరణం, ప్రత్యేక పిల్లల ఆట స్థలం, ప్రజలకు సౌకర్యవంతమైన, విలాసవంతమైన కూర్చునే స్థలం, విద్యుత్ దీపాల అలంకరణలు వంటి ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం మాజీ అధ్యక్షులు డాక్టర్ సుధీర్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, కౌన్సిలర్లు జిమ్ దాము, సోమశేఖర్, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, లైన్స్ క్లబ్ జోనల్ అధ్యక్షులు మహేష్, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జర్నలిజం లో కలుపు మొక్కలు....

### పరువు తీస్తున్న కొందరి విలేకరులు




పార్వతీపురం నుంచి బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

ఎంతో గౌరవప్రదమైన జర్నలిజం సమాజాన్ని కొందరి విలేకరులు పరువు తీస్తున్నారు. ఆహ్వానం లేక పోయినా అందరికన్నా ముందు రావడమే సిగ్గుచేట్టైతే అక్కడ తానేదో మోనార్కులా వ్యవహరిస్తూ జర్నలిస్టుల పరువు తీస్తున్నారు. దీంతో కార్యక్రమ నిర్వాహకులు జర్నలిస్టులను చాలా చులకనగా చూస్తున్నారు. అర్జెంటుగా ఫోకస్ అవ్వాలి.. గుర్తింపు రావాలి అన్న తాపత్రయమే ఎక్కువగా కనిపిస్తుంది. మంచి వార్త రాసి పదిమందికి మన టాలెంట్ చూపిద్దామన్న ఆలోచన లేని కొందరు విలేకరులు జర్నలిజంలో కలుపు మొక్కలుగా తయారయ్యారు. ఏదో ఒక సందర్భంలో ఉన్నతాధికారులకు ఇచ్చిన వినతి పత్రం ఫోటోలో తానుంటే అదేదో పెద్ద ఘనకార్యంలా మార్కెట్లో తానే మోనార్కులా డప్పు కొట్టుకోవడం.. పోజులు కొట్టడంతో వారి చేతకాని తనం బయటపడుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. కలం చూపిస్తారు క్యాప్ తీయరు, పుస్తకం ఉంటుంది గానీ పేజీలన్నీ ఖాళీగానే ఉంటాయి. వాస్తవంగా చెప్పాలంటే ఇంకులేని పెన్నులు అంటూ సెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఇటీవల ఒక జర్నలిస్టు పురపాలక ఉద్యోగిపై జులం ప్రదర్శించడంతో ఆ ఉద్యోగి జర్నలిస్ట్ పై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన్నట్లు పౌరపాలకవర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. బిందెడు పాలలో ఒక విషయం చుక్క వేస్తే పాలన్నీ విషపూరితంగా మారినట్లు తయారయ్యారు. కొంతమంది విలేకరులు సబ్జెక్ట్ లేకపోయినా పరవాలేదు గానీ హుందాగా వ్యవహరిస్తూ జర్నలిజం గౌరవాన్ని కాపాడాలని పలువురు భావిస్తున్నారు. అర్థం అయిందా రాజా....

# 6 నెలల్లో కుక్కల సమస్యకు పరిష్కారం..

## ఎమ్మెల్యే దగ్గుపాటి

- -డంపింగ్ యార్డు వద్ద ఉన్న అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం
- -అక్రమాలకు తావులేకుండా ప్రతి కుక్క వివరాలు కంప్యూటర్లో నిక్షిప్తం
- -గతంలో కుక్కల ఆపరేషన్ పేరుతో 60లక్షలు కాజేయాలని చూశారన్న ఎమ్మెల్యే
- -కుక్కలు, పశువుల బెడద లేకుండా చేస్తాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి





వచ్చే ఆరు నెలల్లో వీధి కుక్కల సమస్యకు పరిష్కారం చూపిస్తామని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఇవాళ డంపింగ్ యార్డ్ వద్ద అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్(ఏబీసీ) ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలస్వామితో పాటు మున్సిపల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఏబీసీ సెంటర్ లో ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయి, ఆపరేషన్లు ఎలా నిర్వహిస్తారు, కుక్కలకు అందించే ఆహారం వంటి వాటిని ఎమ్మెల్యే పరిశీలించారు. ఏజెన్సీ సిబ్బందితో మాట్లాడి అన్ని వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కుక్కలకు ఆపరేషన్ పేరుతో 60 లక్షల కాజేయాలని చూసారన్నారు. 4700 కుక్కలకు ఆపరేషన్లు చేసినట్లుగా కేవలం రికార్డుల్లో మాత్రమే చూపారన్నారు. కానీ క్షేత్రస్థాయిలో ఎక్కడా కుక్కలకు ఆపరేషన్లు చేసింది లేదన్నారు. అందుకే తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ బిల్లులు ఆపమన్నారు. కేవలం 15 లక్షలు మాత్రమే చెల్లించినట్లు తెలిపారు. ఇప్పుడు కొత్తగా హర్యానాకు సంబంధించిన ఏజెన్సీకి ఈ బాధ్యతల అప్పజెప్పినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం ఈ ఏబిసి సెంటర్ నడుస్తుందన్నారు. ప్రతి డివిజన్లో కుక్కలను 100% పట్టుకొని ఆపరేషన్లు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గతంలో లాగా అక్రమాలకు తావు ఉండదన్నారు. ఒక కుక్కని పట్టుకున్న తర్వాత ఎక్కడ పట్టుకున్నారు, ఎవరు పట్టుకున్నారు, ఏ సమయంలో పట్టుకున్నారు, ఆపరేషన్ ఎవరు చేశారు, ఆపరేషన్ తర్వాత అందించిన ఆహారం ఇలాంటి అనేక అంశాలు కంప్యూటర్లో నిక్షిప్తమై ఉంటాయన్నారు. కుక్కకు ఆపరేషన్ తర్వాత చెవికి ఒక ట్యాగ్ కూడా ఏర్పాటు చేస్తారన్నారు. నగరంలో మొత్తం 6వేల వరకు కుక్కలు ఉన్నట్లు చెప్పారు. వీటన్నింటికీ ఆరు నెలల లోపు ఆపరేషన్లు చేస్తామన్నారు. నగరంలో ఆవులు, కుక్కల సమస్య లేకుండా చూస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ బాలస్వామి మాట్లాడుతూ ఏడాది క్రితం జరిగిన సర్వే నగరంలో 4979 కుక్కలు ఉన్నట్లు చెప్పారు. వీటి సంఖ్య ఇంకా పెరిగి ఉండొచ్చన్నారు. ఇప్పుడు తాజాగా అన్ని నిబంధనల ప్రకారం ఏబిసి సెంటర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒకటవ డివిజన్ నుంచి ప్రారంభించి మొత్తం 50 డివిజన్లలో 100% పూర్తయ్యేలా చూస్తామన్నారు. ఇక్కడున్న సౌకర్యాలను జిల్లా కలెక్టర్ పరిశీలించిన తర్వాత జిల్లాలోని మిగిలిన మున్సిపాలిటీలకు సంబంధించిన కుక్కలకు కూడా ఇక్కడే ఆపరేషన్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ పావని, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టిడిపి నాయకులు డాక్టర్ హరి, నెట్టెం బాలకృష్ణ, ఓంకార్ రెడ్డి, ఇస్మాయిల్, శోభ, అయేషా, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కూలేందుకు సిద్ధంగాఉన్న గెద్దకోల వంతెన

## బ్రిడ్జి కూలిపోతే నాలుగు గ్రామాల ప్రజల రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం



**సీతంపేట నవంబర్15(ఎల్లోసింగం)**
మండలంలోని జి గుమడ నుంచి అంటికొండకు వెళ్లే ప్రధాన రహదారిలో గెద్దకోల సమీపంలో గల వంతెన శిథిలావస్థకు చేరి కూలేందుకు సిద్ధంగా ఉంది. ఈ వంతెన కూలిపోతే నాలుగు గ్రామాల ప్రజల రాకపోకలు స్తంభించిపోతాయి. ఇటీవల కురిసిన వర్షాలకు కొండవాగు ప్రవాహంపై వంతెన గోడలు పూర్తిగా కోతకి గురిఅయ్యాయి. దీనిని మూడు దశాబ్దాల క్రితం నిర్మించారు. ఈ వంతెన మీదుగా అంటి కొండ పెద్ద గూడ అచ్చుభ కురసంగి గ్రామాలకు చెందిన రైతులు ట్రాక్టర్లు, ఇతర వాహనాల్లో నిత్యం తిరుగుతుంటారు. ప్రజాప్రతినిధులు, అధికారులకు ఈ వంతెన సమస్యపై ఆయా గ్రామాల ప్రజలు పలుమార్లు విన్నవించుకున్నారు. కానీ ఫలితం లేకపోయింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ వంతెనకు తాత్కాలికంగా మరమ్మతులు చేయించడంతో పాటు దీని స్థానంలో నూతన వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆ ప్రాంతాల గిరిజనులు కోరుతున్నారు.




మన ప్రియతమ నేత, సెంట్రల్ నియోజవర్గ శాసనసభ్యులు అన్నయ్య బోండా ఉమామహేశ్వరరావు గారి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వచ్ఛ్ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా 61వ డివిజన్లో ప్రకాష్ నగర్ సెంటర్ శారద విద్యాలయం వద్ద ఉదయం 9:00గంటలకు పబ్లిక్ అవేర్నెస్ కార్యక్రమం చేపట్టడం జరిగింది ..ఈ కార్యక్రమంలో డివిజన్ స్పెషల్ ఆఫీసర్ సునీత గారు, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు %డ% వర్కర్స్, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న 61 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బూత్ కన్వీనర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ఎన్డీఏ ప్రతినిధులు, సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు.

# ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి పరిశుభ్రత కృషి చేయాలి

## స్వర్ణాంధ్ర.. స్వచ్ఛంద కార్యక్రమంలో వంగర ఎంపీడీఓ టీ రాజారావు పిలుపు.



**రాజాం.వంగర.ఎల్లొసింగం**
ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ సమాజ పరిశుభ్రతకు కృషి చేయాలని వంగర ఎంపీడీఓ తులా .రాజారావు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "స్వర్ణాంధ్ర ..స్వచ్ఛంద" కార్యక్రమంలో భాగంగా శనివారం వంగర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "వ్యక్తిగత పరిశుభ్రత.. సమాజ పరిశుభ్రత అనే అంశంపై స్వర్ణాంధ్ర ..స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. "స్వచ్ఛత తో జీవనం.. సేవతో సమాజం", "పరిశుభ్రత పాటిద్దాం.. ప్రకృతిని పరిరక్షిద్దాం " వాయు కాలుష్యాన్ని అరికడదాం.. ప్రకృతిని కాపాడుదాం", చెట్లను పెంచుదాం.. వాయ కాలుష్యాన్ని నివారిద్దాం, స్వచ్ఛమైన గాలి.. ఆరోగ్యకరమైన జీవనం.. వంటి నినాదాలు తో విద్యార్థులు ప్లకార్డులు పట్టి నినాదాలు చేశారు. అలాగే స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి మానవ హారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో రాజారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పై గృహాల్లో, పరిసరాల్లో పాటించాలన్నారు. నిత్యము పరిసరాలు పరిశుభ్రత పాటించి సమాజాభివృద్ధికి కృషి చేయా లని సూచించారు. డిప్యూటీ ఎంపీడీఓ కే రామారావు మాట్లాడుతూ నీటి ,వాయు, కాలుష్యాన్ని నివారించడానికి పరిశుభ్రతతో పాటు మొక్కలను పెంచాలన్నారు. గ్రామాల్లో బయట మల, మూత్ర విసర్జన లేకుండా గృహాల్లో మరుగుదొడ్లను వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ సమాజ పరిశుభ్రతకు నడుంబిగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రోగ్య సిబ్బంది విద్యార్థులతో చేతులు కడిగించి వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. అనంతరం వంగర హై స్కూల్ డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం వంటశాలను పరిశీలించారు. అలాగే పాఠశాల మరుగుదొడ్లను పరిశీలించి విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి.1 పి వెంకట్రావు, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిహెచ్ఓ. డి. నారాయణరావు, మండల వ్యవసాయ అధికారి టి కన్నబాబు, రూరల్ వాటర్ సప్లై జేఈ. చిన్నయ్య, మండల అధికారులు,వంగర హై స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్వాచ ఆంధ్ర ముఖ్య అతిథిగా హాజరైన మన్నూరు సుగుణమ్మ




**తిరుపతి (ఎల్లో సింగం)**
– 33 వా డివిజన్ నందు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వారి ఆహ్వానం మేరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి హాజరైన ఆంధ్రప్రదేశ్ గ్రీన్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ డిప్యూటీ మేయర్ ఆర్ మునికృష్ణ ,రుద్రకోటి,సదాశివమ్,కుమారమ్మ ,మన్యం శ్రీనివాసులు, మునిశేఖర్ రాయల్ ,వార్డ్ నాయకులు మోహన్ రాయల్, యువరాజ్,కడియాల భూపతి,మోహన్,ఆముదాల తులసి రామ్, సత్యవతి మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌కు అత్యున్నత గౌరవం

## చర్చా మండలి సభ్యుడు గా హిమాచల్ ప్రదేశ్ "మనాలి" నుంచి ఆహ్వానం



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి: జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర రెడ్డికి హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం నుంచి అరుదైన గౌరవంలభించింది. ఈనెల 20,21 తేదీల్లో కులు జిల్లా మనాలి లో జరగబోయే జియోస్పేషియల్ మ్యాపింగ్ మరియు డ్రోన్ సర్వేలపై జరిగే ప్యానెల్ చర్చలో మాతో ప్యానెలిస్ట్‌గా చేరమని భూ పరిపాలనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల కార్యక్రమంలో దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రిన్సిపాల్ సెక్రటరీలకు నేషనల్ వర్కుషాప్ కు ఆహ్వానించడం జరిగింది. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ రెవెన్యూ శాఖ భారతదేశంలో భూ పరిపాలనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల స్వీకరణపై జాతీయ సమావేశం నిర్వహిస్తోంది. రాష్ట్ర భూపరిపాలన మరియు సర్వే విభాగంలో నిపుణులు అని జిల్లా కలెక్టర్‌డా.ఎ.ఎన్. ప్రభాకర రెడ్డి కనబరచిన విశేష సేవలకు ఈ అరుదైన అవకాశం లభించింది. గతంలో రాష్ట్ర భూ పరిపాలన విభాగంలో జాయింట్ సెక్రటరీగా పని చేసిన అనుభవం ఉండడం, రెవెన్యూ, సర్వే మరియు భూ రికార్డుల వంటి భూ పరిపాలనా వ్యవహారాలకు సంబంధించిన విషయాలపై దేశంలోనే అత్యంత అనుభవం, మంచి పరిజ్ఞానం ముఖ్యంగా ఈ రంగంలో మీకు ఉన్న విస్తృత అనుభవం మరియు నైపుణ్యం దృష్ట్యా రెండు రోజుల జాతీయ సమావేశం యొక్క వివరణాత్మక షెడ్యూల్ పొందుపరుస్తూ సలహాలు సూచనలు ఇవ్వాలని డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్ రిసోర్సెస్ మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ ఈ మేరకు ఆహ్వానించింది.

# కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

## అపోహలను వీడి చికిత్స పొందాలని జిల్లా కలెక్టర్ పిలుపు



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి: కుష్టు వ్యాధి నిర్మూలనకు విశేష కృషి చేయాలని, అపోహలు వదిలి చికిత్స పొందాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.ఎన్.ప్రభాకర్ రెడ్డి తెలిపారు.
శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 17 నుండి కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమాలు నిర్వహించాలని, కుష్టు వ్యాధిపై విద్యార్థులు, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలని వైద్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కుష్టు వ్యాధి కేవలం మైకోబాక్టీరియం లెప్రే అనే బ్యాక్టీరియా వల్ల వచ్చే సాధారణ అంటువ్యాధని, భయంకరమైన వ్యాధి కాదని, చికిత్స తీసుకుంటే క్రమేపి తగ్గుతుందని ఆయన స్పష్టం చేసారు. కుష్టు వ్యాధి పూర్తిగా నయమయ్యే వ్యాధనిప్రారంభ దశలోనే గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా లభించే ఔషధ చికిత్స తీసుకుంటే, వ్యాధి పూర్తిగా తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు. చికిత్స తీసుకునే సమయంలోనూ, తర్వాత కూడా ఈ కుష్టు వ్యాధి ఇతరులకు వ్యాపించదని పేర్కొన్నారు. చర్మంపై తిమ్మిరి (స్పర్శ తెలియకపోవడం) లేత మచ్చలు, చేతులు, కాళ్లలో తిమ్మిరి, బలహీనత, ముఖంపై బొడిపెలు రావడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే కుష్టు వ్యాధి పరీక్ష చేయించుకోవాలని సూచించారు. విద్యార్థులకు కుష్టి వ్యాధిపై అవగాహన కల్పించేందుకు వ్యాధికి సంబందించి చిత్రాలు,కథలు కుష్టు వ్యాధిపై రంగుల చిత్రాలు చూపించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కుష్టు వ్యాధికి సంబంధించిన అపోహలను తొలగిస్తూ, వాస్తవాలను తెలియజేసే విధంగా వైద్య సిబ్బంది కుష్టి వ్యాధి పై వీడియోలు, రీల్స్ తయారుచేసి విద్యార్థులకు చూపించాలని ఆయన ఆదేశించారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలు ఉంటే అడగడానికి అవకాశం ఇవ్వాలన్నారు. విద్యార్థులకు ముఖ్యంగా పచ్చకామర్లు, మలేరియా, కుష్టు వ్యాధి, టి.బి, ఎనిమియా వ్యాధులపై పూర్తి అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. ముఖ్యంగా 15 నుండి 26 వయసులో ఉన్న వారికి కుష్టి వ్యాధి పై అవగాహన కల్పిస్తే రాబోయే తరాల వారు వ్యాధి బారిన పడకుండా ఉంటారని వివరించారు. ప్రతి ఒక్క విద్యార్థి శుభ్రతను పాటించాలని, తరచూ చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, ముఖ్యంగా తిన్న తర్వాత, బయటి నుంచి వచ్చిన తర్వాత చేతులు శుభ్రపరచుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బలవర్ధకమైన ఆహారం తీసుకుంటే శరీరానికి ఎలాంటి వ్యాధులు దరి చేరవన్నారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి నిర్ములన కార్యక్రమం గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్. భాస్కరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి రాజ్ కుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ్ గౌరి, మలేరియా ప్రోగ్రాం అధికారి టి.జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సివిల్స్ ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి: సివిల్స్ లో ప్రిలిమ్స్, మెయిన్ పరీక్షలకు సంబంధించి బీసీ, ఎస్సీ, ఎస్టీ, నిరుద్యోగ అభ్యర్థులకు ఉచిత శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా బిసి సంక్షేమ మరియు సాధికారిత అధికారి ఇ. అప్పన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత సాధించి ఉండాలని అన్నారు. అభ్యర్థులు విద్యా, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, పాన్ కార్డు, 2ఫోటోలు దరఖాస్తుకు జతచేసి నవంబర్ 25వ తేదీలోగా దరఖాస్తును జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, ఆర్ సి యం స్కూల్స్, రూం నెంబర్ 8, పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ కు ఎదురు, పార్వతీపురం మన్యం జిల్లా వారికి సమర్పించాలని తెలిపారు. పూర్తి వివరాలకు 8500187124, 9701786751, 9160801497 ఫోన్ నంబర్లులో సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

## పారిశుద్ధ్య సదుపాయాల ప్రాముఖ్యత పై ప్రజలకు అవగాహన




నందలూరు, నవంబర్ 15 (ఎల్లో సింగం ప్రతినిధి) స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నందలూరు మండలం నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు కలిసి శనివారం నాడు నిర్వహించారు. క్రమబద్ధమైన పరిసరాలు,పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణం,చెత్త నిర్వహణ,పారిశుద్ధ్య సదుపాయాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు గ్రామ వీధుల్లో ప్రజలతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు.గ్రామాల్లోని అందరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచాలి,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి,చెత్తను వేరుచేసి పారేయాలి,ప్రతి ఇంటి వద్ద క్రమంగా శుభ్రత పాటించాలని సందేశం ఇచ్చారు.గ్రామ అభివృద్ధి,ఆరోగ్యకర జీవనం ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని అధికారులు పేర్కొన్నారు.కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, మహిళా సంఘాలు,స్థానిక ప్రజలు,యువకులు చురుకుగా పాల్గొన్నారు.

## రేగిడి లో స్వచ్ఛంధ్ర కార్యక్రమాలు



రాజాం ఎల్లో సింగం వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని ఎంపిడిఓ శ్యామలాకుమారి అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర లో భాగంగా ఉంగరాడ, కె ఎం వలస గ్రామాల్లో వ్యక్తిగత మరియు సమాజ పరిశుభ్రత అనే అంశం పై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామ సభనిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులచే చేతులను శుభ్రం చేసుకొనే విధానం ప్రయోగాత్మకం గా నిర్వహించారు. కార్యక్రమం లో ఈవో పి ఆర్ డి వి జగన్నాధరావు, జె ఈ జి. శ్రీచరణ్. ఎమ్ ఈఓ ఎరకయ్య. ఏ ఓ శ్రీనివాసరావు, స్వచ్ఛ భారత్ మండల కో ఆర్డినేటర్ పద్మసర్పంచ్ ప్రతినిధులు చల్లా భుజంగ రావు, వియ్యపు చక్రపాణి, ప్రధానోపాధ్యాయులు రాంబాబు, కార్యదర్శులు గౌరమ్మ, ఆశాజ్యోతి, బెవర సత్యనారాయణ, పల్లి రఘు ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బి ఎస్ ఎన్ ఎల్ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధమ సర్వసభ్య సమావేశం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో ఎల్లోసింగం కొత్తగూడెం జిల్లా బి ఎస్ ఎన్ ఎల్ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘ%శీ% ప్రధమ సర్వసభ్య సమావేశం స్థానిక బి ఎస్ ఎన్ ఎల్ టెలిఫోన్ ఎక్స్చేంజి ఆవరణలో జరిగింది ఇట్టి సమావేశం లో సభ్యులు సమస్యల పరిష్కారం వాటి పరిష్కారం గురుంచి కులాంగా చర్చించారు ఇట్టి కార్యక్రమం లో జిల్లా నలుమూలల నుండి సభ్యులు హాజరుఅయినారు పలు సలహా సూచనలు చేసినారు పెన్షన్ లైఫ్ సర్టిఫికెట్స్ సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీం మోదులగు సమస్యలు సభ్యులు ఆరోగ్యం సమస్యలు ముఖ్యం గా చర్చించారు ఈ సమావేశం లో ఎమ్ ఆర్ డి వి శివరాంజీ.నూర్‌మొహమ్మద్.జయంతరావు.రాజయ్య. మజీద్. ఆంజనేయులు. ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు .

# శబరిమల యాత్రకు చిట్వేల్ మండల వాసులు

## తొలి దర్శనానికి - అయ్యప్ప సేవలో పాలుపంచుకోవాలనే ఉద్దేశంతో ప్రయాణం



చిట్వేల్, నవంబర్ 15: ఎల్లో సింగం ప్రతినిధి

కార్తీక మాసం ప్రారంభం కావడంతో పవిత్ర శబరిమల అయ్యప్ప దర్శనానికి భక్తులు దీక్షలు చేపట్టి ప్రయాణాలు మొదలుపెట్టారు. ఇందులో భాగంగా రైల్వే కోడూరు నియోజకవర్గం, చిట్వేల్ మండలం నుండి అయ్యప్ప స్వామి వారి తొలి దర్శనానికి పలువురు భక్తులు మండల దీక్షను పూర్తి చేసుకొని కేరళలోని శబరిమలకు బయలుదేరారు.

**-ఘనంగా యాత్ర ప్రారంభం**

చిట్వేల్ పట్టణం నుండి అయ్యప్ప దర్శనం కోసం బయలుదేరిన భక్తులకు స్థానిక ఆలయాల వద్ద పూజలు నిర్వహించి, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికి వీడ్కోలు పలికారు. అయ్యప్ప స్వామిపై అపారమైన భక్తితో తెలిపారు. శనివారం ఉదయం స్వామివారి నామస్మరణతో భక్తులు తమ పవిత్ర యాత్రను ప్రారంభించారు.

**-పాల్గొన్న దీక్షధారులు**

తొలి దర్శనం కోసం యాత్రను ప్రారంభించిన చిట్వేల్ మండల వాసులలో ముఖ్యంగా:భానుప్రకాష్,కస్తూరి సురేష్,మారుతి,సుబ్బారెడ్డి,విక్రమ్తదితరులు ఉన్నారు. ఈభక్తులు శబరిమల చేరుకుని, ఇరుముడి సమర్పించి, పదు నెట్టాం బడిని ఎక్కి అయ్యప్ప స్వామి వారి దర్శనం చేసుకుని, లోక కల్యాణాన్ని, కుటుంబ శ్రేయస్సును కోరుకోనున్నారు.

# కుష్ఠు వ్యాధి నిర్ధారణ కార్యక్రమం ప్రారంభం

## -నెలఖారు వరకు లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపైన్ - ఇంటింటికి వెళ్లి పరీక్షించనున్న ఆశా కార్యకర్తలు



చిట్వేల్, నవంబర్ 15: ఎల్లో సింగం ప్రతినిధి

కుష్ఠు వ్యాధి (లెప్రసీ) నిర్మూలన, సకాలంలో వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి చికిత్స అందించాలనే లక్ష్యంతో జిల్లా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రేపటి (నవంబర్ 17) నుండి ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. నవంబర్ 17 నుండి 30వ తేదీ వరకు ఈ లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపైన్ ను నిర్వహించనున్నారు.

**-ఇంటింటా సర్వే**

ఈ కార్యక్రమంలో ఆశా (%కూాానాా%) కార్యకర్తలు కీలకంగా వ్యవహరించనున్నారు. ప్రతి రోజు ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు ఆశా కార్యకర్తలు ప్రజల ఇళ్లకు వెళ్లి సర్వే నిర్వహిస్తారు. ఒక్కొక్క ఆశా కార్యకర్త రోజుకు సుమారు 20 నుండి 25 ఇళ్లను సందర్శించి, వారిని పరిశీలిస్తారు.ముఖ్యంగా, శరీరంలో స్పర్శ లేని మచ్చలను గుర్తించి, వాటి గురించి వివరాలను సేకరిస్తారు. అనుమానం ఉన్న వ్యక్తులను మెడికల్ ఆఫీసర్ వద్దకు పంపిస్తారు. మెడికల్ ఆఫీసర్ పూర్తి పరీక్షలు చేసి, వ్యాధి నిర్ధారణ అయిన వారికి తగిన మందులను ఉచితంగా అందించనున్నారు.ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాట్లాడుతూ, కుష్ఠు వ్యాధి ప్రారంభ దశలోనే గుర్తిస్తే, పూర్తి స్థాయిలో నయం చేయవచ్చని తెలిపారు.

**-కార్యక్రమంలో భాగస్వామ్యం**

ఈ క్యాంపైన్‌ను సమర్ధవంతంగా నిర్వహించడానికి పలువురు వైద్య సిబ్బంది, అధికారులు పాల్గొంటున్నారు. ముఖ్యంగా:డాక్టర్అన్నా రీఎంపీహెచ్ఈఓ విజయ కుమార్ధనలక్ష్మిజీపీహెచ్ఎన్ విజయకుమారిహెల్త్సూపర్ వైజర్ ఇస్మాయిల్ బాషామరియు ఏఎన్ఎం ఎంఎల్హెచ్పీ లు ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ప్రజలు తమ ఆరోగ్య వివరాలు చెప్పి, ఈ కార్యక్రమానికి సహకరించాలని వైద్యులు కోరారు.

# భగవాన్ బీర్స ముండా జయంతి వేడుకలు

## ఘనంగా నిర్వహించిన గౌతంపూర్ పంచాయితీ

### ఆదివాసి గిరిజన విప్లవీరుడు స్వాతంత్ర సమరయోధుడు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

చుంచుపల్లి మండలం గౌతంపూర్ గ్రామపంచాయతీ లొ బిర్సముండా 150 జయంతి వేడుకలు గౌతమ్ పూర్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ షర్మిల ఆధ్వర్యంలో పంచాయతీ ఆఫీస్ ఆవరణంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పిసా మొబిలైజర్ ఈసం పద్మ హాజరై బిర్సముండా చిత్రపటానికి పూలదండలు వేసి జయంతి శుభాకాంక్షలు తెలియజేసినారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి గిరిజన విప్లవీరుడు స్వాతంత్ర సమరయోధుడు పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని బిర్స ముండా అతి చిన్న వయసులోని ఆంగ్లేయులపై పిడికిలి బిగించిన ఆయన ధైర్య సాహస పోరాటాలు స్మరించుకుంటూ భారత్ ప్రభుత్వం జన్ జాతియ గౌరవ్ దివస్ ప్రకటించింది భారత ఆదివాసి గిరిజన ఉద్యమానికి ప్రాణం పోసిన మహోన్నత వీరుడు గిరిజనుల స్వాతంత్రం యుద్ధ దిక్సూచి ప్రేమతో ప్రజల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన మహనీయుడు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి.ఆయన చూపిన ధైర్యం నిస్వార్ధ సేవా మార్గం పోరాటం గిరిజనుల గౌరవం అణగారిన వర్గాల హక్కుల కోసం నిబద్ధత ముందుకు సాగిన పోరాటం నేటికీ మనకు ఆదర్శం. ప్రతి



ఒక్కరు బీర్స ముండా పోరాట ఉద్యమాలు ఆదర్శంగా తీసుకొని ఆదివాసి చట్టాలు హక్కుల సంస్కృతి సంప్రదాయాల అభివృద్ధి కోసం పోరాడాల్సిన అవసరం ఉందని ఆదివాసి సమాజానికి తెలియజేసిన పద్మ. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ ఎస్ పి .రాణి ఏఎన్ఎం కౌసల్య ఆశ వర్కర్లు సరోజ సరిత పంచాయతీ వర్కర్లు శివ లీల రాజేశ్వరి పాపమ్మ వజ్రమ్మ మస్తాన్ పాష గ్రామస్తులు సుమలత మల్లేశ్వరి ఉపేంద్ర ఎలిజిబెత్ రాణి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# బాలాజీ టెంపుల్లో పెద్దఎత్తున భక్తులు

రాజాం ఎల్లో సింగం



కార్తీకశుద్ధ ఏకాదశి శనివారం కావడంతో అంతకాపల్లి గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారి దర్శనానికి ఉదయం నుంచే భక్తుల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక మైన పూజలుఆచరించారు..

టిటిడి ఆధ్వర్యంలోని ఈ దేవాలయంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యా లు, ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షకులు వెంకట రమణమూర్తి, నిర్వాహక కమిటీ పెద్దలు గ్రంధి భాస్కరరావు తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

-ఆలయంలో కొత్తగా క్యూలైన్లు ఏర్పాటు చేసారు. దీనివల్ల భక్తుల రద్దీ సమస్యే తలెత్తలేదు. వాహనాలను ఖాళీ స్థలంలో ప్రత్యేకంగా పార్కింగ్ సౌకర్యం కల్పించారు.- ధ్వజస్తంభం, ఉసిరి చెట్టు వద్ద మహిళలు దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేసారు.

# నేడు నవంబర్ 16 న కొత్తగూడెం క్లబ్లో జరిగే మెగా జాబ్ మేళాలు జయప్రదం చేయాలని ప్రచారం నిర్వహించిన

## అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే ఖయ్యూం, జిల్లా ఉపాధ్యక్షుడు బరిగెల భూపేష్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం నియోజికవర్గ ఎమ్మెల్యే కూనంనేని సారధ్యంలో సింగరేణి సౌజన్యంతో నిర్వహించే మెగా జాబ్ మేళాను యువత అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని సిపిఐ అనుబంధ సంఘం అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే ఖయ్యూం, జిల్లా ఉపాధ్యక్షుడు బరిగెల భూపేష్ కుమార్ పిలుపునిచ్చారు. సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం లోని మాదిగ సంక్షేమ సంఘం (అంబేద్కర్ భవన్) లో జాబ్ మేళా వాల్ పోస్టర్లను ఆవిష్కరించి అనంతరం ముఖ్య ప్రాంతాలలో వాల్ పోస్టర్లను అతికించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ వారి సౌజన్యంతో నవంబర్ 16 న ఆదివారం కొత్తగూడెం క్లబ్ నందు మెగా జాబ్ మేళా లో 65 కు పైగా ప్రముఖ కంపెనీలతో నిరుద్యోగుల కోసం మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, కావున నిరుద్యోగ యువతి యువకులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నిరుద్యోగులు ముందుగా క్యూఆర్ కోడ్ ని స్కాన్ చేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని, నేడు ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే జాబ్ మేళాలో పాల్గొనేటప్పుడు మీ ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు ఒక జిరాక్స్ సెట్ రెండు ఫోటోలు తీసుకొని రావాలని హైదరాబాద్ చుట్టూ ఏ కంపెనీలలో ఉద్యోగం వేకెన్సీ ఉందని తిరగకుండా మన కొత్తగూడెం గుమ్మం లోకి 65 కంపెనీలను తీసుకువచ్చి ఈ గొప్ప అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులకు కలుగజేసినందుకు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కి మరియు సింగరేణి కంపెనీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు మోతే కృష్ణ జిల్లా కౌన్సిల్ సభ్యులు జావిద్, మజ్జిగ రణధీర్, కొయ్యాడ రవి, అవదుర్తి శివప్రసాద్, అఫ్రోజ్, మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ వెంకన్న, జిల్లా నాయకులు కొత్తూరు



మదనయ్య, ఇండిగపల్లి శంకర్, నాగెల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# కృత్రిమమేధను అనుసరించడం కాదు...

# మనమే ముందుండి నడిపిద్దాం!



**-రీ స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ తో భవిష్యత్ అవకాశాలను అందిపుచ్చుకుందాం**

**-ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా 9.7 కోట్ల కొత్త ఉద్యోగాలు వస్తాయి**

**-మార్పును అడ్డుకోవడం కాదు... దాని రూపకల్పనలో భాగస్వాములం అవుదాం**

**-ఏఐ అవకాశాలపై సదస్సులో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్**

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఇకపై భవిష్యత్ సాంకేతికత కాదు... అది ఇప్పుడు ఇక్కడే ఉందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ %-% ఉద్యోగాల భవిష్యత్తు %-% సవాలును అవకాశంగా మార్చుకోవడం (%ూ× ఖఅఎ ్ష్ట్రవ ఖీబ్‌బతీవ శీట జీశీఎం ు ుబతీఅఱఅస్ర ఐఅంతీబజ్ఞఅశీఅ అత్‌శీ ూజూజూశీతీబఅఱఎ%) అనే అంశంపై సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ ప్రాంగణంలో జరిగిన సదస్సులో మంత్రి లోకేష్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... పారిశ్రామిక విప్లవం వచ్చిన ప్రతిసారి ఉద్యోగాలు పెరుగుతాయి. ఏఐ ఇప్పుడు పరిశ్రమల పనితీరును సమూలంగా మార్చేస్తోంది, ఉత్పాదకతకు పునర్నిర్వచిస్తోంది, పని నియమాలను రాస్తోంది. ఇప్పుడు మన ముందున్న ప్రశ్న ఎఐని మనమే ముందుండి నడిపించడం, లేదా అది చూపిన మార్గంలో నడవడం. అడ్డంకులు, అసమానతలు లేకుండా ఎఐ ద్వారా మరింత డైనమిక్ గా భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడం మన చేతిలో ఉంది. ఇందుకోసం మూడు విభాగాలుగా ఫ్రేమ్ వర్క్ ను రూపొందించుకోవాల్సి ఉంది. 1. పునఃనైపుణ్యం 2).పునఃనిర్వచించడం 3).పునరాలోచించడం (%=వంఎఱశ్రీశ్రీ,=వఎవటఱఅవ,=వఱఖ్మస్త్రఱఅవ%) . ఒకసారి నేర్చుకొని జీవితాంతం పనిచేసే కాలం పోయింది. చిరకాల అభ్యాసం ఇక విలాసం కాదు... అవసరం. రీస్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ ద్వారా రేపటి ఉద్యోగాలకు అనువైన ఎకోసిస్టమ్ ను మనం నిర్మించాలి. ఆంధ్రప్రదేశ్‌లో ఫ్యూచర్ స్కిల్స్ ప్రాజెక్ట్ ఇప్పటికే ప్రారంభమైంది. ఏఐ ఎథిక్స్, డేటా స్టోరీటెల్లింగ్, రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్, సస్టంజబుల్ టెక్నాలజీ మీద మా ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఎఐ శిక్షణ, నైతిక పర్యవేక్షణ, మానవ యంత్రాల సహకారంతో 2025నాటికి ప్రపంచవ్యాప్తంగా 9.7 కోట్ల కొత్త ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని ఒక అంచనా. భవిష్యత్ సాంకేతికలతో ఉద్యోగాలు పొందటమే కాకుండా, వాటిలో అసాధారణ, చురుకైన పాత్ర పోషించేలా మన యువతను తయారు చేయాలి.

ఎఐ సాంకేతికత భవిష్యత్తుకు ఒక బ్రిడ్జిగా ఉండాలి తప్ప అడ్డంకి కాకూడదు. ఎఐ విప్లవం పట్టణ, గ్రామాల మధ్య, పురుషులు, మహిళలు మధ్య, నైపుణ్యం కలిగిన వారు, వెనుకబడిన వారి మధ్య అంతరాలను పెంచకూడదు. భారతదేశ జనాభాలో 65శాతం మంది 35ఏళ్లలోపు వయస్కులు ఉన్నారు. ఈ డెమొగ్రఫిక్ డివిడెండ్ ను డిజిటల్ లిటరసీ, వొకేషనల్ ట్రైనింగ్, ఎంటర్ ప్రెన్యూరల్ మద్దతుతో భవిష్యత్ వ్యవస్థకు పెట్టుబడిగా మలచుకోవచ్చు. ఈ సమయంలో మనం పెద్దగా ఆలోచించాలి, తెలివిగా పని చేయాలి, తగిన శ్రద్ధ చూపాలి. భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంటుందినేతలు, పాలసీ మేకర్లు, ఉపాధ్యాయులు, పౌరులు దీనిని కొత్తమార్గంవైపు నడిపించాలి. మార్పును అడ్డుకోవడం కాదు... దాని రూపకల్పనలో మనమంతా భాగస్వాములు కావాలి. కొత్త టెక్నాలజీకి భయపడకుండా దానిని మరింత సౌలభ్యంగా మార్చుకుందామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా 'ఈజ్ ఇండియా రెడీ ఫర్ అథెంటిక్ ఏఐ' నివేదికను మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. అనంతరం నారా లోకేష్ సమక్షంలో భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ ఎండీ, సీఐఐ వైస్ ప్రెసిడెంట్ సుచిత్ర కె.ఎల్లాతో సీఐఐ ఒప్పందం కుదుర్చుకుంది. వచ్చే ఐదేళ్లలో విజయవాడలో 30వేల మంది యువతకు ఉద్యోగ నైపుణ్య శిక్షణ, కెరియర్ కౌన్సిలింగ్, ఉద్యోగాల కల్పన కోసం ఈ ఎంవోయూ చేసుకోవడం జరిగింది. ఈ సదస్సులో సిఐఐ ప్రెసిడెంట్ రాజీవ్ మెమాని, నీతి ఫ్రంటైర్ టెక్ హబ్ చీఫ్ ఆర్కిటెక్ట్ దేబ్ జానీ ఘోష్, పోర్టులాన్స్ ఇనిస్టిట్యూట్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ సౌమిత్ర దత్తా, వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఎండి జెరెమి జుర్గెన్స్, ఎర్నెస్ట్ అండ్ యంగ్ గ్లోబల్ చీఫ్ ఇన్నొవేషన్ ఆఫీసర్ జోయ్ దేపా, కొరియా యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ షారోన్ బూటీ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి ని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ఎన్నికైన నవీన్ యాదవ్‌ను అభినందించిన

### రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
పాల్వంచ :జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో సుమారు 25వేల భారీ మెజారిటీతో గెలుపొందిన నవీన్ యాదవ్ ను రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అభినందించారు. శనివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ యూసఫ్ గూడ లోని నవీన్ యాదవ్ స్వగృహంలో ఆయనను కొత్వాలతో పాటు పలువురు పాల్వంచ కాంగ్రెస్ నాయకులు శాలువ బొకేలతో సన్మానించారు.ఆయనను అభినందించారు.మంత్రి పొంగులేటిని కలిసిన కొత్వాల: శనివారం సెక్రటేరియట్లో రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ని కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు కలసి నవీన్ యాదవ్ విజయంలో ప్రధాన బాధ్యత వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పొంగులేటిని శాలువా బొకేలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, కేటిపిఎస్ రిటైర్డ్ ఏడీఈ వై. వెంకటేశ్వరరావు,సొసైటీ డైరెక్టర్ ఎర్రంశెట్టి మధుసూదన్ రావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



కృష్ణాజిల్లా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 14 నుండి 20 వరకు ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. శనివారం సాయంత్రం భారతీయ సాహిత్య పరిషత్ మండలి వెంకటకృష్ణా రావు శత జయంతి పురస్కారాల సభ నిర్వహించారు. సిరి కవి డాక్టర్ చింతలపాటి మురలీకృష్ణ రచించిన లక్ష్మణ యతీంద్రుల కావ్యాలు - అనుశీలన అనే పరిశోధనాత్మక గ్రంథం పుస్తకాన్ని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఉపసభాపతి అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హసీం బేగ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు గోనుగుంట్ల కోటేశ్వరరావు కృష్ణా విశ్వవిద్యాలయం రిజిస్టర్ ఆచార్య ఎన్ ఉష , డిప్యూటీ లైబ్రరియన్ బీరం వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు. న్యూజిలాండ్ నుంచి ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా డాక్టర్ తంగిరాల నాగలక్ష్మి విచ్చేశారు. ఈ సందర్భంగా మండలి వెంకటకృష్ణారావు శతజయంతి త్పురస్కారాన్ని డాక్టర్ చింతలపాటి కి బుద్ధ ప్రసాద్అందజేశారు ఏలేశ్వరంపు పూర్ణచంద్ర నాట్యాచార్యులు శిష్య బృందం సాంస్కృతి కార్యక్రమా ల సందర్భముగా కూచిపూడి నాట్య ప్రదర్శన వినాయక స్తుతి, జేఏశ్విత సాయి పూర్ణ, మహా ప్రాణదీపం లికిత ప్రదర్శించారు.

## పరిశుభ్రతే ప్రథమం: రైల్వే కోడూరు డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర



**-విద్యార్థులు వ్యక్తిగత, సామాజిక శుభ్రత పాటించాలి: ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్**

చిట్వేల్ నవంబర్ 15: ఎల్లో సింగం ప్రతినిధి
ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించాల్సిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రైల్వే కోడూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రమేష్ గారి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.

**-ఆరోగ్య సమాజ స్థాపన**

ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రమేష్ మాట్లాడుతూ, విద్యార్థులు తప్పనిసరిగా వ్యక్తిగత శుభ్రత తో పాటు సామాజిక శుభ్రతను కూడా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. మనం శుభ్రంగా ఉంటూ, మన సమాజానికి కూడా పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని కోరారు. దీని ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని ఆయన ఉద్ఘాటించారు.కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీ దాసరి మోషే మాట్లాడుతూ, శుభ్రత అనేది జీవితంలో చాలా ముఖ్యమని, ప్రతి రోజు నిద్ర లేచినది మొదలుకొని నిద్రపోయే వరకు పరిశుభ్రత పాటించడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. ఈ ముఖ్యమైన విషయాన్ని విద్యార్థులు మన చుట్టుపక్కల సమాజానికి కూడా తెలియజేయాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు.అనంతరం, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు విద్యార్థులు సామూహికంగా చేతులను కడుక్కునే కార్యక్రమాన్ని నిర్వహించి, పరిశుభ్రతను పాటించాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎస్. సుబ్రమణ్యం రాజు, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ ఇ. ప్రేమలత, వెంకటేశ్వర్లు, సురేష్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కుమారి ఎ. శ్రావణి సహా పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# నవభారత నిర్మాణం కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్.

## దిగ్విజయంగా యూనిటీ మార్చ్ పాదయాత్ర ప్రారంభించిన : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : నవభారత నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన మహా వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ఆయన అడుగుజాడలలో ప్రతి ఒక్కరు పయనించాలని అలాగే ఈరోజు జన్జాతీయ గౌరవ దివస్, బిర్సా ముండ జయంతి జరుపుకోవడం కూడా గొప్ప విషయమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైల్వే స్టేషన్ ఆవరణంలో కేంద్ర యువజన సర్వీసులు, క్రీడ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్ ఖమ్మం సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సర్దార్ వల్లభాయ్ పటేల్, భరతమాత చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించి, ఐక్యత పాదయాత్ర ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశంలో స్వేచ్ఛ కోసం తపించేవారని, ఎన్ని భాషలు మాట్లాడిన ఎన్ని ప్రాంతాలు ఉన్న మనమందరం ఒకటేనని చాటి చెప్పేవారని వివరించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒక్కటి చేయడంలో సర్దార్ పటేల్ కృషి చేశారన్నారు. భారత దేశ ప్రజల్ని చైతన్యపరిచి ఏకతాటిపై నడిపించిన మహనీయుడని కొనియాడారు. ప్రజలు ఆయన ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు.

భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడానికి ప్రతి పౌరుడు దేశీయ ఉత్పత్తులను ఉపయోగించుకోవాలని, దేశానికి సహకరించాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిచే ఐక్యత(ఆత్మ నిర్భర్భారత్) ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా మేరా యువభారత్ ఖమ్మం జిల్లా అకౌంట్స్ అధికారి కె. భాను చందర్ మాట్లాడుతూ యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం మేరా యువ భారత్ ఆధ్వర్యంలో యూనిటీ మార్చ్ 2025 అనేది సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించబడే ఒక కార్యక్రమం అని అన్నారు. ఈ మార్చ్, ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్ స్ఫూర్తిని జరుపుకుంటూ దేశ ఐక్యతను చాటి చెబుతుందని అన్నారు. ప్రతీ జిల్లా వ్యాప్తంగా యూనిటీ మార్చ్ నిర్వహించడం జరుగుతుందనీ దీనిలో భాగంగా ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం లో నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి. షేక్ అబ్దుల్ రెహ్మాన్, డి.వై.ఎస్.ఓ పరంధామ రెడ్డి, ఎన్.సి.సి నయీబ్ సుబేదార్ లక్ష్మణ్, జిల్లా ఎన్.ఎస్.ఎస్ కన్వీనర్ డా.వేముల కామేశ్వరరావు, ఇడి కాలేజీ ప్రిన్సిపాల్ పి.పద్మ, మేరా యువభారత్ ఖమ్మం జిల్లా ఎకౌంట్స్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్ కె. భాను చందర్, కన్వీనర్ పి.భిక్షపతి,కో-కన్వీనర్ బి.గోపికృష్ణ, బి.ప్రభాకర్ రెడ్డి, రంగా కిరణ్ మరియు జాగృతి యూత్ అసోసియేషన్ సయ్యద్ షారుక్ ఇమ్రాన్ మరియు మహిళా సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సుమారు 1000 మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించిన చంద్రగిరి ఎమ్మెల్యే



తిరుపతి,(ఎల్లో సింగం)

తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తిరుపతి, పాకాల, చంద్రగిరి, రామచంద్రాపురం, యర్రావారిపాలెం,చిన్నగొట్టుగళ్ళు మండలాలకు సంబందించిన పలువురికి సిఎంఆర్ఎఫ్ సహాయనిధి ద్వారా సుమారు 50 లక్షల 2 వేల 297 రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం. అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే .తక్షణమే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనారోగ్య, ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే .కష్టకాలంలో మా కుటుంబాలను ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన భాధిత కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రత్యేక డ్రైవ్

### డ్రైనేజీ వ్యవస్థ పరిశీలనలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ..



నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్

పట్టణం ఐదవ వార్డు కూరగాయల మార్కెట్ పరిసరాల్లో %-% స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం భాగంగా ప్రత్యేక శుభ్రత డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు, మున్సిపల్ సిబ్బంది, కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు. కూరగాయల మార్కెట్ ప్రాంతంలో ఎమ్మెల్యే సౌమ్య , డ్రైనేజీ వ్యవస్థను ప్రతి భాగాన్ని పరిశీలించారు. తంగిరాల సౌమ్య స్థానిక ప్రజలు చెప్పిన విషయాలను శ్రద్ధగా విని వెంటనే అధికారులను అవసరమైన చర్యలు తీసుకోవాలంటూ ఆదేశించారు.అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే సౌమ్య ,డ్రైనేజీ లైన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి,చెత్త పేరుకుపోకుండా నిరంతర పరిశుభ్రత చర్యలు తీసుకోవాలి,మార్కెట్ ప్రాంతంలో దుర్వాసన, దోమల సమస్యలు రాకుండా శానిటేషన్‌పై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలంటూ తగిన సూచనలు జారీ చేశారు.స్వచ్ఛతలో ఎవరూ రాజీపడకూడదని, ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని ఆమె పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారం కోసం మున్సిపల్ అధికారులతో సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే సౌమ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వార్డు సభ్యులు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సహకరించారు.

## శోభాయ మానంగా శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవం.



నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్

పట్టణం పాత కూరగాయల మార్కెట్ ప్రాంగణంలో ఆధ్యాత్మిక విశేషాలతో మార్మోగింది. శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించబడగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య దేవాలయ కమిటీ చైర్మన్ మహంకాళి వెంకటేశ్వరరావు (వెంకన్న గురుస్వామి) శాలువాతో సత్కరించారు.కొత్తగా బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గ సభ్యులందరికీ ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దేవాలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన దిశగా కొత్త కమిటీ సమగ్ర ప్రణాళికతో పనిచేయాలని సూచించారు.

ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ..ఈ దేవాలయ చారిత్రక ప్రాధాన్యాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. 1890%-%91 సంవత్సరాలలో నిర్మించబడిన ఈ పురాతన ఆలయం అప్పటినుంచి భక్తి పరవశంతో, విశేష పూజలతో, అపారమైన భక్తుల సందోహంతో గ్రామ హృదయంలో ఆధ్యాత్మిక కాంతిని విరజిమ్ముతుందని గుర్తుచేశారు. సీతారామాంజనేయ స్వామి అనుగ్రహంతో ఈ ఆలయం ప్రాంత ప్రజలకు శాంతి, సమృద్ధి, సాత్వికతకు నిలయంగా నిలుస్తోందని ఆమె పేర్కొన్నారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కమిటీ సభ్యులు సమిష్టిగా పనిచేసి దేవాలయ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారు. భక్తుల తరఫున కూడా ఈ కార్యక్రమం పట్ల విశేష స్పందన వ్యక్తమైంది.

భక్తి, విశ్వాసం, సేమఈ మూడు లక్షణాలకు చిహ్నంగా నందిగామ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన ఈ మహోత్సవం పట్టణ ప్రజలకు ఒక ఆధ్యాత్మికోత్సవంలా మారి చిరస్థాయిగా నిలిచిపోయింది. ఈ కార్యక్రమంలో పాలకవర్గ చైర్మన్ సభ్యులు,కూటమి నేతలు,మహిళలు,అధికారులు, ప్రజా ప్రతినిధులు,ప్రజా ప్రతినిధులు,కూటమి నేతలు, స్థానిక ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 2025 గిరిజన స్వాభిమాన ఉత్సవాల ముగింపు ...



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

ఈనెల ఒకటి నుండి పదిహేను వరకు జాతీ య గౌరవ్ వర్షగా జరుపుకొంటున్న చివర రో జు శనివారం జరిగిన కార్యక్రమంలో భాగం గా విశాఖపట్నం ఎ వన్ కన్వెన్షన్ హాలులో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమంలో పార్వతీపురం ఐటీ డీఏ తరపున విడివికె స్టాలు,కంది కొత్త డాన్స్ లు, గిరిజన సహకార సంస్థ తరపున జిసిసి అటవీ ఉత్పత్తుల తో తయారుచేసిన ఆరోగ్య కరమైన అరకు వేలీ కాఫీ, రాజమం చిక్కుల్లు,కుంకుడు హెయిర్ వాష్ , త్రిఫలం రసం, తేనె, పెయిన్ బామ్, తదితర వివిధ రకాలైన వస్తువుల స్టాల్ లో పెట్టడం జరిగిం దని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు,మంత్రి సంధ్యారాణి, ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ పాడేరు, సీతంపేట, చింతూరు, కె ఆర్ పురం ప్రాజెక్టు అధికారు లు పాల్గొన్నారు. పార్వతీపురం ఐటీడీఏ తరపున జీసీసీ డివిజనల్ మేనేజర్ జె రా మారావు,జీసీసీ పార్వతీపురం బ్రాంచ్ మేనే జర్ ఎమ్. సాంబశివరావు తదితరులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు.ఈ కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, గిరిజన సంక్షేమ శాఖ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, జీసీసీ చైర్మన్ కిడారి శ్రావన్ కుమార్ ఉత్సవాల్లో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు...

## నక్కలపల్లి శ్రీ భవాని శంకర స్వామి దేవస్థానంలో పంచామృతాభిషేకంతో విశేషాలు



చిట్వేలు నవంబర్ 15 ఎల్లో సింగం ప్రతినిధి

నక్కలపల్లి, కార్తీక మాస శోభ మరింత పెరిగింది. శ్రీ భవాని శంకర స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాస శుభ సందర్భంగా 25వ రోజు ప్రదోషకాలంలో భక్తులు విశేషంగా పాల్గొని పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు.

దేవస్థానంలో స్వామివారికి పంచామృతాభిషేకం ఘనంగా జరగగా, ఆలయ వాతావరణం భక్తి శ్రద్ధలతో మారుమోగింది. అనంతరం గోలీలతో స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేస్తూ కళాత్మక శోభను అందించారు. ఆలయ ప్రాంగణమంతా శివపార్వతి సాన్నిధ్యాన్ని గుర్తు చేసే వాతావరణం అలుముకుంది.భక్తులు "ఓం శివాయ విష్ణురూపాయ శివరూపాయ విష్ణవే%ఓ% ఓం నమశ్శివాయ" మంత్రోచ్చారణలతో ఆలయాన్ని సందడి చేశారు.స్థానిక భక్తులు, భజన మండళ్లు, సేవా సమితుల పాల్గొనడంతో కార్యక్రమం అత్యంత భక్తి భావపూర్ణంగా ముగిసింది.

# 40 కోట్ల ఆస్తులు రాయించుకున్న వైసిపి స్కామ్లు అతి తొందరలో వెలుగులోకి

**తిరుపతి (ఎల్లో సింగం)**
శనివారం ఆంధ్రప్రదేశ్ గ్రీన్ బ్యూటిషన్ కార్పొరేషన్ చైర్మన్, తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో తిరుపతి ప్రెస్ క్లబ్ నందు మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకుంటున్న కరుణాకర్ రెడ్డి దేవుడంటే ఎటువంటి భయం గాని భక్తి గాని నమ్మకం గాని ఏమీ లేనటువంటి వ్యక్తులు
పరకామణిలో సాక్ష్యాలను తారుమారు చేసేందుకే సతీష్ కుమార్ ను హత్య చేసారు.
నాడు బాబాయ్ ని హత్య చేసి బాత్రూంలో- నేడు టీటీడీ పరకామణి చోరీ కేసులో కీలక సాక్షిని చంపి రైల్వే పట్టాల పైన.పరకామణిలో జరిగిన చోరీపై ఫిర్యాదు చేసిన టీటీడీ మాజీ విజిలెన్స్ ఏవీఎస్ ఓ సతీష్ కుమార్ ది ముమ్మాటికి వైసీపీ నేతలు చేసిన హత్యే, సాక్ష్యాలను తారుమారు చేసేందుకే అత్యంత దారుణంగా హతమార్చారు. రవికుమార్ కి భద్రత కల్పించి కేసు విచారణ జరిపి కేసు పూర్తయ్యేంతవరకు అతనికి భద్రత కల్పించాలి. ఒక నేరంలో భాగస్వాములైన వారిని, కీలక సాక్షులను ఒకొక్కరిని తొలగించడం ద్వారా కేసును ముందుకు కదలనీయకుండా చేయటం వైసీపీకి అలవాటైన విద్య- సిద్ధహస్తులు,పరిటాల రవి హత్య కేసులో నిందితుల వరుస హత్యలు :
మొద్దు శ్రీను(2008)
డాక్టర్ సాంబశివరావు (2007)
, పటాల గోవర్ధన్ రెడ్డి (2008),
, మద్దెలచెరు సూరి (2011),
,ఓం ప్రకాష్ రెడ్డి (2009),అజీజ్ రెడ్డి (2008) ,
వివేకా హత్య కేసులో నిందితుల, సాక్ష్యుల వరుస హత్యలు :
కసుమూరు శ్రీనివాసరెడ్డి (2019 సెప్టెంబర్ 2)
ఈసీ గంగిరెడ్డి (2023 మార్చి
కువైట్ గంగాధర్ రెడ్డి (2022 జూన్ 09)
డ్రైవర్ నారాయణ (2019 డిసెంబర్ 6)
వైఎస్ అభిషేక్ రెడ్డి (2025 జనవరి 10)
వాచ్ మెన్ రంగన్న(2025 మార్చి 5)
వాస్తవాలను సమాధి చేసేందుకే వైసీపీ నేతలు ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారు.
వివేకా హత్య కేసు, పరిటాల హత్య కేసు, పరకామణి కేసు ఇలా అన్ని నేరాలకు, స్క్రిప్టెడ్ డ్రామాలకు కేరాఫ్ అడ్రస్ తాడేపల్లి ప్యాలెస్.
బాబాయి గొడ్డలిపోటు రహస్యాలు తెలిసిన ఒక్కొక్కరి కథ ఎలా ముగిసిందో పరకామణి కేసులో కూడా అదే చేస్తున్నారు.గాతంలో పరిటాల రవి హత్య కేసులోనూ, వివేకా హత్య కేసులోనూ ఇదే విధానాన్ని అనుసరించారు. లక్ష్యం ఒక్కటే. 100% నేరాన్ని 0% సాక్ష్యం లేకుండా చేయడం వైసీపీ డిఎన్ఏలోనే వుంది. వైసీపీ హయాంలో రూ.100 కోట్ల పరకామణి దోపిడిని చెట్టు కింద పంచాయతీ చేసినట్టు లోక్ అదాలత్లో కాంప్రమైజ్ చేశారు.
విదేశీ కరెన్సీ దోపిడీ నిందితుడు రవికుమార్తో రాజీ చేసి, స్వామివారి పేరిట రూ.40 కోట్ల ఆస్తులు రాయించుకున్న స్కామ్
నాటి వైసీపీ నేతల డైరెక్షన్లో జూన్ 1, 2023 న సతీష్ కుమార్ ముద్దాయి రవికుమార్ తో కలిసి కోర్టుకు వెళ్లి రాజీ పడుతున్నట్లు జాయింట్ మెమో ఇచ్చారు.
రవికుమార్ ఆస్తులు వైసీపీ నేతల పేరుమీద రాసుకోవటం, లోక్ అదాలత్ లో రాజీ చేయించడం వెనుక వైసీపీ పెద్దల ప్రమేయం ఉంది. ఈ వీడియో సమావేశం నకు డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, నగరపార్టీ అధ్యక్షుడు చినబాబు ,రాష్ట్ర నాయకులు సురా సుధాకర్ రెడ్డి, బుల్లెట్ రమణా , మన్యం శ్రీనివాసులు, బిజీ కృష్ణ యాదవ్, కరాటే చంద్ర , రజనీకాంత్ నాయుడు, విశ్వనాథం ,వాలముని , మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎస్ఐ

### మతి స్థిమితం లేక ఒంటరిగా జీవించిన వ్యక్తికి చివరి గౌరవం

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధిః-
సమాజం అంచుల్లో జీవించి,ఎవరి ఆసరా లేక మరణించిన ఒక నిరాధార వ్యక్తికి చివరి క్షణాల్లో గౌరవం కల్పిస్తూ బొబ్బిలి పట్టణ ఎస్ఐ రమేష్ మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. శనివారం సమా చారం ప్రకారం,మతి స్థిమితం లేక సంవత్స రాలుగా ఒంటరిగా తిరుగుతూ వచ్చిన ఒక వ్యక్తి ఇటీవల కరెంటు వైర్ ను తాకి రెండు రోజులు క్రితం ఆకస్మికంగా మరణించాడు. కుటుంబ సభ్యులు లేకపోవడంతో మృతదే హాన్ని చూసుకునే వారు ఎవరూ లేకుండా పోయారు. విషయం తెలిసిన వెంటనే ఎస్ఐ రమేష్ సంఘటనా స్థలానికి చేరుకుని అన్ని విధి విధానాలు పూర్తి చేశారు,తన ఆధ్వ ర్యంలో ఆయన మృతదేహాన్ని పూడ్చే ఏర్పా ట్లను ఎస్ఐ రమేష్ చర్యలు చేపట్టారు. పోలీసుల బాధ్యత చట్ట రక్షకులుగా మాత్ర మే పరిమితం కాదని, సమాజంలోని ప్రతి మనిషికి గౌరవం అందేలా చూసే బాధ్యత కూడా తమదేనని ఎస్ఐ రమేష్ తన వ్యవ హారంతో మరోసారి రుజువు చేశారు. నిరా ధారులు, బలహీన వర్గాలు, వృద్ధులు, అనా రోగ్యంతో బాధపడే వ్యక్తుల పట్ల పోలీసులు చూపాల్సిన మానవస్పందన ఎలా ఉండాలో ఎస్ఐ రమేష్ పని నిరూపించారు.అందరికీ ఆదర్శంగా నిలిచింది.స్థానిక ప్రజలు, అధి



కారులు కూడా ఎస్ఐ రమేష్ చేసిన సేవల ను అభినందిస్తున్నారు. ఒక మనిషికి చివరి గౌరవం ఇవ్వడం గొప్ప సేవ. ఇది మానవతా విలువలను నిలబెట్టే చర్య అని పలువురు ప్రశంసించారు.సమాజం మరిచిపోయిన ఒక మనిషికి గౌరవప్రదమైన అంత్యక్రియలు ని ర్వహించటం ద్వారా,మానవత్వమే మహా త్యం అన్న సందేశాన్ని ఎస్ఐ రమేష్ హృద యానికి హత్తుకునేలా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూపర్ క్లైవ్ మరి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## సీతంపేట లోఘనంగా బిర్సాముండా జయంతి వేడుకలు

సీతంపేట నవంబర్15(ఎల్లోసింగం)
జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమం లోభాగంగా ఐటిడిఎ ఆధ్వర్యంలో బిర్సాముండా 150వజయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు.
ఈకార్యక్రమంలో గిరిజన జాతికి బిర్సా ముండా చేసినసేవలను కొనియాడారు.
శ్రీకాకుళం అసిస్టెంట్ కలెక్టర్(ట్రైనీ) పృథ్వీ రాజ్కుమార్ మాట్లాడుతూ బిర్సా ముండాగిరిజన జాతికి సంబంధించిన అనేక హక్కులపైనా, భూసమస్యలకు సంబంధించిన హక్కులపై పోరాడారనిఅటువంటి బిర్సా ముండాను అందరూ ఆదర్శంగాతీసుకోవాలని అన్నారు. మైదాన ప్రాంతాల విద్యార్థుల తోపోల్చుకుంటే ఏజెన్సీ ప్రాంతాల్లోని విద్యార్థులకు ప్రత్యేకనైపుణ్యాలున్నాయని, సద్వినియోగపరచుకోవాలని అన్నారు.ఐటిడిఎ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను విద్యార్థులువినియోగించుకోవాలని సూచించారు.పాలకొండ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పడాల భూదేవిమాట్లాడుతూ గిరిజన హక్కులను కాపాడడంలో బిర్సాముండా విశేష కృషి చేశారని కొనియాడారు.
ఈకార్యక్రమంలో భాగంగా స్థానిక ఐటిఐ నుండి ఐటిడిఎప్రాంగణం వరకు జన జాతీయ గౌరవ దివస్ కార్నివాల్ర్యాలీని విద్యార్థులచే నిర్వహించారు. అనంతరం ఐటిడిఎకార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. తర్వాత ఐటిడిఎమీటింగ్ హాల్లో గిరిజన స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. ఈకార్యక్రమంలో భాగంగాఏర్పాటు చేసినసాంస్కృతికప్రదర్శనలు



ఆహూతులనుఅలరించాయి. కార్యక్రమం లోఐటిడిఎ ఎపిఒ ఎస్వి గణేష్, ఎఒ వి.సునీల్, డిప్యూటీ డిఇఒ రామ్మోహనం ావు,చిరంజీవులు, స్థానికప్రజాౖ పతినిధులుసవరతోట మొఖలింగం ,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శక్తి యాప్ పై బాలికల కు అవగాహన

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధిః-
పార్వతీపురం శక్తి టీ%శీ% 1,2 మన్యం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల ప్రకారం, శక్తి టీ మ్స్ నోడల్ ఆఫీసర్ ఏ ఎస్పీ మనీషా వంగ లరెడ్డి సూచనల ప్రకారం శనివారం డివి ఎ మ్ ఎమ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల,చర్చ్ వీధిలో ఉన్న ఎమ్ ఇ స్కూల్ పార్వతీపురం పట్టణం నందు వున్నటువంటి విద్యార్థులు కు శక్తి యాప్ డౌన్ లోడ్ అండ్ రిజిస్ట్రేషన్ మరియు శక్తి యాప్ అందులో ఉండే 11 ఫ్యూచర్స్ యూజెస్ మరియు శక్తి యాప్ టోల్ ఫ్రీ నెంబర్ 112, మహిళలు రక్షణ చట్టం,గుడ్ టచ్,బేడ్ టచ్,పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్ 1930, డ్రగ్స్ 1972 , ఈగల్ , బాల్య వివాహం 1098, ఆన్లైన్ మోసాలు మొదలగు జాగ్రత్తలు లు గురించి అవగాహ న సదస్సు నిర్వహిస్తూ ముఖ్యంగా మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మన మహిళల రక్షణ కోసం శక్తి యాప్ మార్చ్ 13 లాంచ్ చేయడ



మైనది ప్రతి ఒక్క విద్యార్థిని తన యొక్క మొబైల్ ఫోన్ లో శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకుని అందులో ఉండే 11 ఫ్యూచర్స్ పై అవగాహన చేసుకుని ఆపద సమయంలో శక్తి యాప్ ఎలా వినియోగించుకోవాలో తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో శక్తి బృందం పార్వతీపురం ఎ ఎస్ఐ ఎల్. శ్రీనివాస రావు పాల్గొన్నారు...

## జగనన్న కాలనీలో నీటి టాంకర్ నిర్మాణానికి భూమి పూజ జరిపిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, నవంబర్ 15/ ఏల్లో సింగం**
కుప్పంను స్వర్ణ కుప్పంగా అభివృద్ధి చేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయానికి అనుగుణంగా పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు మరొక అడుగు ముందుపడింది. పట్టణ పరిధిలోని 11వ క్లస్టర్ జగనన్న కాలనీ వాసులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు సుమారు మూడున్నర లక్షల







లీటర్ల సామర్థ్యంతో కొత్త నీటి ట్యాంకర్ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు.మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, మునిసిపల్ చైర్మన్ సెల్వరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, పికేయం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, కడ అడ్వైజరీ కమిటీ సభ్యుడు రాజ్కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై భూమిపూజ చేసి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, సీనియర్ నాయకుడు గోపీనాథ్, వన్నేకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ వేణు, బెస్త కుల కార్పొరేషన్ డైరెక్టర్ తీరుమగల్, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, రెస్కో డైరెక్టర్లు ఆర్ముగం, అనసూయ, బీజేపీ ఇంచార్జి తులసినాథ్, డీకేపల్లి మాజీ వైస్ ప్రెసిడెంట్ సోమశేఖర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నాగభూషణం, కౌన్సిలర్ వేలు, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి నబి, యూనిట్ ఇంచార్జి సుభాన్బాబు, స్థానిక పార్టీ అధ్యక్షుడు అల్లా బకాష్, బూత్ ఇంచార్జి గని, కో ఇంచార్జి అంజద్, మైనారిటీ యువత అధ్యక్షుడు అస్లాం, స్థానిక పార్టీ ప్రధాన కార్యదర్శి ఫరూక్, కౌన్సిలర్ అభ్యర్థి నాగభూషణం, నాయకుడు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.జగనన్న కాలనీలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు చేపట్టిన ఈ ట్యాంకర్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు మునిసిపల్ అధికారులు తెలిపారు.

## కుప్పం రూరల్ మండల ఐటిడిపి అధ్యక్షుడిగా కొట్టలూరు పంచాయతీ గుణశేఖర్

**కుప్పం రూరల్, నవంబర్ 14/ఏల్లో సింగం**
కొటాలూరు పంచాయతీ మాజీ యువత అధ్యక్షులు గుణశేఖర్ ని నియమించడం పట్ల మండల నాయకులకు నియోజకవర్గ పెద్దలకు ధన్యవాదములు తెలియచేయడం జరిగింది. గుణశేఖర్ కి శుభాకాంక్షలు తెలియచేసిన మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, రాష్ట్ర మొదలి యార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి తదితరులు



# 17 న సాలూరు, భామినిలో ప్రత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## జిల్లా వ్యవసాయ వాణిజ్య మరియు మార్కెటింగ్ అధికారి ఆర్.ఆర్.యేసు రాజు

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

జిల్లాలో ఈనెల 17న సాలూరు మరియు భామినిలో ప్రత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ వాణిజ్య మరియు మార్కెటింగ్ అధికారి ఆర్.ఆర్.యేసు రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం 2025 - 26 సం. ప్రత్తి సీజన్లో కనీస మద్దతు ధర పొడుగు పింజ క్వింటాలు రూ.8110, పొట్టి పింజకు రూ.7710 చొప్పున కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సి.సి.ఐ) ద్వారా ప్రత్తి కొనుగోలు చేస్తున్నారని అన్నారు. రైతులు ప్రత్తిని ప్రభుత్వానికి అమ్ముకుని మద్దతు ధరలు పొందవలసిందిగా కోరారు. రైతులు ప్రత్తి కొనుగోలు కేంద్రాల్లో ప్రత్తిని అమ్ముకొనుటకు ముందుగా ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ తీసుకొని రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి విఎఎ లచే సీఎం యాప్ నందు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. కపాస్ కిసాన్ యాప్ నందు స్లాట్ బుకింగ్ చేసుకోవాలని అన్నారు. రైతులు తమ మొబైల్ ఫోన్లో కపాస్ కిసాన్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని కూడా స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ దిగువ నాణ్య తా ప్రమాణాలను పాటించి మద్దతు ధర పొందగలరు.తేమ శాతం 8 నుండి 12 శా తం వరకు మాత్రమే ఉండా లని 8 నుండి 12 శాతం నుండి పెరిగిన ప్రతి ఒక్క శాతం కు 1శాతం చొప్పున మద్దతు ధరలో తగ్గుతుందని, 12శాతం కంటే ఎక్కువ వచ్చిన ప్రత్తిని సి.సి.ఐ వారు కొనుగోలు చేయరని చెప్పారు. పొట్టి పింజి రకం - మైక్రోనేయర్ వాల్యూ 4.3-5.1 యొక్క మద్దతు ధర క్వింటాలు ఒక్కింటికి రూ. 7710, పొడుగు పింజ రకము - మైక్రోనేయర్ వాల్యూ 3.5-4.3 యొక్క మద్దతు ధర క్వింటాలు ఒక్కింటికి రూ.8110 గా నిర్ధారించడం జరిగిందని పేర్కొన్నారు.రైతులు ముందుగా తమ ప్రత్తిని కొనుగోలు కేంద్రమునకు సుమారుగా 3 కేజీల నుండి 5 కేజీల వరకు తీసుకొని వచ్చి పత్తి ఎఫ్ ఎ క్యూ నార్మ్స్ ముందుగా చూసుకుంటే మంచి మద్దతు ధర వస్తుందన్నారు.సి.సి.ఐ. ఏ ఇతర పదార్ధాలతో కలపని నాణ్యత కలిగిన ప్రతిని మాత్రమే కొనుగోలు చేస్తున్నారని కాబట్టి పత్తిని అమ్మకం నిమిత్తం మార్కెట్ కు తీసుకొనువచ్చే సమయంలో పత్తి మీద నీళ్ళతో తడపకూడదని, నీళ్ళ తడిపిన పత్తిని అధిక తేమ (12శాతం పైన కలిగిన ప్రత్తిని, నాణ్యత లేని, రంగు మారిన, వర్షానికి తడిచిన ప్రత్తిని సి.సి.ఐ. కొనుగోలు చేయదని తెలిపారు.ఈ-పంట యాప్ నందు వివరాలు నమోదు చేసుకున్న రైతులు మరియు కౌలు రైతులు మాత్రమే కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుకింగ్ చేసుకొని పత్తి కొనుగోలు కేంద్ర మునకు తీసుకొని రావాలని, రైతులు కాని వారు పత్తిని తీసుకు వచ్చిన వారిపై క్రిమినల్ కేసు




నమోదు చేస్తామన్నారు.
కపాస్ కిసాన్ యాప్ నందు ప్లాట్ బుకింగ్ చేసుకున్న రైతులు పతిని, తాము బుక్ చేసుకున్న తేదిన మాత్రమే సంబంధిత జిన్నింగ్ మిల్లుకు తీసుకొని వెళ్లాలని, లేనిచో వారు బుక్ చేసుకున్న స్లాట్ రద్దు అవుతుందన్నారు.గుడ్డి పత్తి కాయలు, రంగుమారిన, పురుగుపట్టిన, ముడు చుకుపోయిన పతికాయలను వేరుచేసి శుభ్రమైన పత్తిని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలన్నారు.రైతులు తమ పత్తిని ప్లాస్టిక్ సంచులతో గాని, జ్యూట్ సంచులతో గాని పత్తి కొనుగోలు కేంద్రమునకు తీసుకురాకూడదని, రైతులు తమ పత్తిని లూజు రూపం లో తీసుకురావాలన్నారు.రైతులు తప్పనిస రిగా వాడుకలో ఉన్న వారి బ్యాంక్ ఖాతాల ను ఆధార్ నెంబర్లతో అనుసంధానం చేసుకో వాలని అటువంటి ఖాతాలలో మాత్రమే నేరుగా ఆధార్ బేస్డ్ పేమెంట్ ద్వారా నగదు చెల్లింపు జరుగుతుందని వివరించారు. రైతులు దళారీలను ఆశ్రయించవద్దని, నేరుగా సి.సి.ఐ.కు పత్తిని అమ్మి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలని కోరారు.మరిన్ని వివరాలకు సాలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఫోన్ నెంబర్: 9676608792, పాలకొండ, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఫోన్ నెంబర్ : 918236 1374 సిసిఐ కొనుగోలుదారులు 95294 17114 ఫోన్ నెంబర్లకు సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# సోలార్ విద్యుత్తుతో ఎన్నో ఉపయోగాలు

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

సోలార్ విద్యుత్తు తో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని రన్నన్న రోజుల్లో సమాజానికి సోలార్ విద్యుత్ ఎంత ఉపయోగపడుతుం దని,ఎస్సీ ఎస్టీల ఇల్లుకు ఉచితంగా సోలార్ విద్యుత్ కేంద్ర ప్రభుత్వం కల్పించనుందని విద్యుత్ శాఖ ఎస్ ఈ కెమల్లికార్జున రావు అన్నారు. శనివారం పాచిపెంట విద్యుత్ శాఖ కార్యాలయాన్ని ఆయన సందర్శించి సోలార్ విద్యుత్ పై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పీఎం సోలార్ సూర్య గర్ పథకం ద్వారా 100 చదరపు గజాలు ఉన్న ఎస్సీ ఎస్టీల ఇల్లుకు సోలార్ విద్యుత్ కల్పించడం జరుగుతాదని చెప్పా రు.లబ్ధిదారులు ఇల్లుకు వినియోగించగా మిగిలిన యూనిట్ కిలో వాట్స్ కి 200 రూపాయల చొప్పున కొనుగోలు చేయడం జరుగుతాదన్నారు జిల్లాలో ఇప్పటికే 3503 3మంది లబ్ధిదారులు గుర్తింపు సర్వే చేపట్ట డం జరిగిందని ఎస్సీలు14129, ఎస్టీలు 20 804 గుర్తించగా ఈ మండలంలోని



5222 మందిని గుర్తించామన్నారు. అలాగే జిల్లాలో ఆరు ఏ ఈ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఈయనతో పాటు ఏడి ప్రసన్నకుమార్, ఏ ఈ డి సింహాచలం తదితరులు హాజరయ్యారు .

# రాష్ట్రంలో లక్ష మంది మహిళలను వ్యాపారవేత్తలుగా తయారు చేయడమే లక్ష్యం

విశాఖపట్టణం, ఎల్లో సింగం ప్రతినిధి:-

రాష్ట్రంలో లక్ష మంది మహిళలను వ్యాపారవేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ల మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు.విశాఖపట్టణం సీఐఐ సమ్మిట్ లో లింగ సమానత్వ స్పందన: సమగ్ర భవిష్యత్ ను నిర్మిస్తున్నాం (%+వఅ౹వతీ-=వంజూశీఅంఱజవ ×అఅశీఙఖఱశీఅ: దీబఱశ్రీ౹ఱఅస్త్ర ×అఙశ్రీబంఱజవ ఖీబ్‌బతీవం%) అనే అంశంపై చర్చా గోష్టిలో మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి శనివారం సాయంత్రం పాల్గొని మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. మహిళాభివృద్ధికి ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయంటే అందుకు ముఖ్యమంత్రి పై ఉన్న నమ్మకమేనన్నారు. ఆయన లీడర్ షిప్ లో పనిచేస్తున్నాం కాభట్టే మాకు ఎంతో గౌరవం ఉందన్నారు. లక్ష ఎకరాల్లో కాఫీ పంట పండిస్తున్నారని, కాఫీని ప్యాక్ చేయడం వల్ల మహిళలకు ఆదాయం వస్తుందని, అది మహిళలకు ముఖ్యమంత్రి అందిస్తున్న ఆదాయ మార్గమన్నారు.విశాఖకు గూగుల్ సంస్థ వస్తుందంటే పక్క రాష్ట్రాలు ఎంతో ఇబ్బంది పడ్డాయని అయినా ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్ లు ఎంతో పట్టుదలగా వ్యవహరించి రాష్ట్రానికి తీసుకొచ్చారన్నారు. గతంలో రాష్ట్రం పేరు చెపితే పరుగెత్తిన సంస్థలు ఇప్పుడు రాష్ట్రానికి తిరిగి వస్తున్నాయని అందుకు ముఖ్యమంత్రి పాలనే కారణం అని కొనియాడారు. భవిష్యత్ తరాలు బాగుండాలని వారి అభివృద్ధి సంక్షేమానికి ముఖ్యమంత్రి కంకణబద్దులై పనిచేస్తున్నారన్నారు. నేను వెనుకబడిన ప్రాంతానికి చెందిన మహిళగా నేను చెపుతున్నానని మహిళాభివృద్ధికి చెందిన ప్రభుత్వంగా, ఒక మంచి ప్రభుత్వంగా పనిచేస్తున్నామన్నారు.




మహిళాభివృద్ధికి ముఖ్యమంత్రి నాయకత్వంలోని ప్రభుత్వం మహిళావృద్ధికి అనేక చర్యలు తీసుకుంటుందని, రాష్ట్రంలో అందరు మహిళలు స్వేచ్ఛగా, సంతోషంగా, సేఫ్టీగా ఉండాలని పనిచేస్తుందన్నారు..మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ మాట్లాడుతూ మేము మహిళల హక్కుల కోసం అంకిత భావంతో పనిచేస్తామన్నారు. మహిళల సమస్యలపట్ల ప్రభుత్వానికి సలహాదారులుగా కూడా ఉంటామన్నారు. ఇన్నావేషన్ పాలసీలపై మహిళలు అవగాహనతో ముందుకెళ్లాలన్నారు. డిజిటల్ గవర్ననెన్స్ ను ఆకళింపు చేసుకుని ముందుకెళ్లాలన్నారు. ఏపీ మహిళా పక్షపాత ప్రభుత్వం అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి చెందిన మహిళా శక్తిని తయారు చేస్తున్నామన్నారు. లింగ వివక్ష పోవాలంటే పట్టణాలు, గ్రామాల్లో అనే క్యాంపులు పని మహిళల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. మహిళలకు ఆన్ లైన్ సేఫ్టీ, అక్షరాస్యత పెంచడం, మహిళలపై దాడులను అరికట్టే విధంగా ప్రభుత్వాలు పనితీరు మెరుగ్గా అభిప్రాయపడ్డారు. అప్పుడే మహిళల సాధికారత సాధ్యమౌవడానికి ఈ చర్యలు దోహదపడతాయన్నారు.

# కాకి చేసిన పనికి కాలిబూడిదైన నాలుగు ఇళ్లు..

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-



కార్తిక దీపాన్ని ఎత్తుకొచ్చి ఓ ఇంటిపై పడేసి న కాకి తాటాకు ఇల్లు కావడంతో ఎగసిపడ్డ మంటలు,పక్కనే ఉన్న మరో మూడు ఇళ్లు కూడా దగ్ధం అయ్యాయి. విజయనగరం జిల్లాలో శుక్రవారం ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. నాలుగు తాటాకు ఇళ్లు కాలిబూడిదయ్యాయి. ఈ ప్రమాదానికి కారణం ఓ కాకి చేసిన పనేనని స్థానికులు చెబుతున్నారు. కార్తిక మాసం నేపథ్యంలో గరివిడి మండలం కోనూరులో ఓ కుటుంబం తమ ఇంటి డాబాపై దీపాలను వెలిగించింది. అయితే ఓ కాకి ఇందులో ఓ దీపాన్ని ఎత్తుకెళ్లి సమీపంలోని ఓ ఇంటిపై పడేసింది. ఆ ఇంటి పైకప్పు తాటాకులతో ఉండడం వల్ల నిప్పంటుకుని మంటలు ఎగసిపడ్డాయి. స్థానికులు అప్రమత్తమై మంటలు ఆర్పేందుకు ప్రయత్నించేలోపే చుట్టుపక్కల ఉన్న ఇళ్లకు మంటలు విస్తరించాయి.స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్లతో మంటలను అదుపుచేశారు. ఆలోపే నాలుగు తాటాకు ఇళు కాలిబూడిదయ్యాయి. ఇందులో ఓ ఇల్లు కౌలు రైతు సంబూరి గోపిది. ఇటీవలే ఆయన పెట్టుబడి కోసం రూ.లక్ష అప్పు చేసి తెచ్చాడు. ఇంట్లో దాచిన ఆ సొమ్ముతో పాటు ఇంట్లోని అర తులం బంగారం కూడా ఈ మంటలకు బూడిదైందని వాపోయాడు. కాగా, తహసీల్దారు సీహెచ్ బంగార్రాజు ఘటనాస్థలాన్ని పరిశీలించి, సుమారు రూ.4 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేశారు. ప్రభుత్వం నుంచి ఆర్థికసాయం అందేలా చూస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.

# మండల స్థాయి వనరుల కేంద్రానికి భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ప్రతిభ భారతి కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎదురుగా మండల స్థాయి వనరుల కేంద్ర నూతన భవన నిర్మాణానికి శనివారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ %ఱ% కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి శంకుస్థాపన చేశారు. నూతన ఎంఆర్సి భవన నిర్మాణం తొందరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు చంద్రశేఖర్, భీముడు, ఏఎంసీ చైర్ పర్సన్ కద్రక కళావతి, మాజీ సమితి అధ్యక్షురాలు వెంపటాపు భారతి, మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, తహసిల్దార్ శేఖర్, నాయకులు ప్రసాద్, రామారావు, దామోదర్, రాజు, శరత్, రాజేష్, అప్పలస్వామి, బాలు, మండల విద్యాశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.